

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 25 డిసెంబర్ 2024 | వెల : 4/-

## వచ్చే నెల 9న జేపీసీ మీటింగ్




- 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లుపై తొలిసారి సమావేశం
- కమిటీ ఛైర్‌పర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరు
- కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు వెల్లడి



## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

- ఆర్థిక నిపుణులతో ప్రధాని భేటీ..!
- ఫిబ్రవరి 1న లోక్‌సభలో 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- భారతదేశ 2024-25 ఆర్థిక వృద్ధి మందగమనం నేపథ్యంలో ప్రధాని సమావేశం
- ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది
- గతేడాది ఇదే త్రైమాసికంలో జీడీపీ ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటుచేసుకుంది
- అంచనాలకు మించి జీడీపీ పతనమైంది
- రాబోయే బడ్జెట్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు



## వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది

- మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్
- వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు
- కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది.

## దేశ ప్రజల గుండెల్లో గాయమైంది

- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయి
- అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైంది
- అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నాం
- రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం




హైదరాబాద్

దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం నాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరబాద్ కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా

- మిగతా3లో



## అల్లు అర్జున్‌పై ప్రశ్నల వర్షం

- నోరు విప్పని అల్లు అర్జున్
- సంధ్య థియేటర్ కేసులో ఏ18గా మైత్రీ మూవీస్... నిందితుల జాబితా ఇదే!
- ఏ-1 నుంచి ఏ-8 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యం
- ఏ-11గా అల్లు అర్జున్ పేరు
- ఏ-12 నుంచి ఏ-17 మధ్య అల్లు అర్జున్ సెక్యూరిటీ టీమ్

హైదరాబాద్

ప్రస్తుతం ఇండస్ట్రీలో అల్లు అర్జున్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. 'పుష్ప 2' ప్రీమియర్ల సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట ఓ మహిళ ప్రాణాలను బలిగొన్న సంగతి తెలిసిందే. ఈ కేసు అల్లు అర్జున్ మెడకు చుట్టుకుంది. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచినప్పటికీ, ఈ కేసు మాత్రం అల్లు అర్జున్ ను వీడకుండా వెంటాడుతూనే ఉంది. ఈ వ్యవహారంలో అల్లు అర్జున్ తప్పు ఏమీ లేదని కొంతమంది అంటుంటే, అంతా అల్లు అర్జున్ వల్లే జరిగిందని మరికొంత మంది అంటున్నారు. ఏదేమైనా ప్రభుత్వం ఈ విషయాన్ని వదిలి పెట్టేలా కనిపించట్లేదు. తాజాగా

- మిగతా3లో



## బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడి
- ఈ సమావేశాలను నవ్ సత్యాగ్రహ బైఠక్ అని పిలుస్తున్నా
- 27న తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ
- ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు
- సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరు

## సర్వే ఆధారంగా పథకాలు

- తెలంగాణ కులగణన డేటా అధికారులకు
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- కుటుంబాల గణన సమయంలో సేకరించిన భారీ డేటాను విశ్లేషించి ఫలితంగా వారికి తగిన పథకాలను రూపొందించాలి
- రాష్ట్రవ్యాప్తంగా 1.13 కోట్ల మంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి అధికారులు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి
- దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారి సమగ్ర మదింపును సిద్ధం చేయడానికి కూడా ఈ డేటా అధికారులకు సహాయపడుతుంది.



హైదరాబాద్

ప్రజల అవసరాలపై మెరుగైన అవగాహన పొందడానికి రాష్ట్రవ్యాప్తంగా కుటుంబాల గణన సమయంలో సేకరించిన భారీ డేటాను విశ్లేషించి ఫలితంగా వారికి తగిన పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 1.13 కోట్ల మంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి అధికారులు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. కుల గణన కాకుండా, సిబ్బంది ప్రజల ఆర్థిక స్థితి, సామాజిక సౌకర్యాల డేటాను కూడా సేకరించారు. డేటా విశ్లేషణ అనేది పరిస్థితి యొక్క స్థూల చిత్రాన్ని అర్థం చేసుకోవడానికి వివిధ వర్గాల కింద ముడి సమాచారాన్ని వేరు చేయడం. డేటా ఆధారంగా, ఆరు హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, అర్హులైన అభ్యర్థులను గుర్తించి, వారికి కొత్త సంవత్సరం నుండి మెరుగైన సామాజిక ప్రయోజనాలను అందించడానికి సిద్ధంగా ఉంది. డేటాను విశ్లేషించేందుకు ప్రభుత్వం సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తోంది. వెనుకబడిన తరగతి వర్గాలు, వారి ఉప కులాల నుండి వచ్చిన వ్యక్తుల

- మిగతా3లో

## రెవెన్యూ శాఖలోకి మళ్లీ జేఆర్వోలు..

- అన్ని గ్రామాల్లో 10,911 పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్
- గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించింది.
- ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండేలా 'జూనియర్ రెవెన్యూ అధికారి (జేఆర్ఓ)' పేరిట పోస్టులను భర్తీ

## ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

- ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినప్పటికీ 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం!
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగింది
- 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుంది
- సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం
- తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టింది

ఖమ్మం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని, అయినప్పటికీ తాము నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించి తీరుతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి

- మిగతా3లో



## కేసీఆర్, హరీశ్‌రావుకు ఊరట

- సెషన్స్ కోర్టు ఆదేశాలను సస్పెండ్ చేసిన హైకోర్టు
- భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేసిన హైకోర్టు
- విచారణ జనవరి 7కు వాయిదా

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

వచ్చే ఏడాది పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. బడ్జెట్‌కు సంబంధించి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థికవేత్తలు, నిపుణులతో సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతారు. ఈ సమావేశంలో సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, సుర్జిత్ భల్లా, డీకే జోషి సహా ప్రముఖ ఆర్థికవేత్తలు సమావేశానికి హాజరయ్యారు.



ఇదిలా ఉండగా భారతదేశ 2024-25 ఆర్థిక వృద్ధి మందగమనం నేపథ్యంలో ప్రధాని సమావేశం నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 5.4 శాతానికి పడిపోయింది. దాదాపు రెండేళ్ల కనిష్ఠానికి చేరింది. ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది. గతేడాది ఇదే త్రైమాసికంలో జిడిపి ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గడిచిన ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 6.7 శాతానికి పరిమితమైంది. ఈ రెండింటితోనూ పోల్చినా జీడీపీ భారీ తగ్గుదల నమోదవడం ఆందోళన కలిగిస్తున్నది. మరోవైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా 6శాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని అంచనా వేయగా.. వాటి కంటే తక్కువగా పడిపోవడం గమనార్హం. జీడీపీ 7శాతం పెరుగుతుందని రిజర్వ్ బ్యాంక్ అంచనా వేయగా.. అంచనాలకు మంచి జీడీపీ పతనమైంది. రాబోయే బడ్జెట్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటిస్తుందా? లేదంటే సంస్కరణలు తీసుకువస్తుందా? అనేది ఆసక్తి నెలకొన్నది. జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ట్రంప్ భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతర దేశాల వస్తువులపై సుంకాలను పెంచనున్నట్లు హెచ్చరించారు. మరో వైపు ఈ నెల 20న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో ఆర్థిక మంత్రి ప్రీ-బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పంజాబ్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు కేంద్రం నుంచి ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలు, మూల ధనం వ్యయం కోసం 50 సంవత్సరాల వడ్డీ లేని రుణాల కేటాయింపును పెంచాలని కేంద్రాన్ని కోరారు.

# బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

**న్యూఢిల్లీ :** జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేదికపై ఈ సారి సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడించారు. మంగళవారం న్యూఢిల్లీలో కేసీ వేణుగోపాల్ విలేకర్లతో మాట్లాడుతూ.. డిసెంబర్ 26, 27 తేదీల్లో కర్ణాటకలోని బెలగావి వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాలు బెలగావిలో జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశాలను నవ్ సత్యాగ్రహ బైఠక్ అని పిలుస్తున్నామని పేర్కొన్నారు. ఇక డిసెంబర్ 27వ తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఆయన వివరించారు. ఇక 27వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు మహాత్మాగాంధీ నగర్‌లో ఈ సీడబ్ల్యుసీ సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరుకానున్నారని తెలిపారు.

1924, డిసెంబర్ 26వ తేదీన మహాత్మా గాంధీ నేతృత్వంలో కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వంద ఏళ్ళ అనంతరం అదే స్ఫూర్తితో ఈ సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు.



ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖలతోపాటు దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చించనున్నారు. అలాగా ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకొంది. దీంతో భవిష్యత్తులో పార్టీ అనుసరించవలసిన వ్యూహంపై చర్చించనున్నారు. అధికార ఎన్డీయేను ఎలా ఎదుర్కోవాలి... రానున్న ఢిల్లీ అసెంబ్లీలో ఒంటరిగా బరిలో దిగుతోన్న వేళ.. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై ఈ సందర్భంగా పార్టీ నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయ్యాలని.. అలాగే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. అలాంటి వేళ.. పార్లమెంట్‌లో రెండు రోజుల పాటు దీనిపై చర్చను ఏర్పాటు చేశారు. ఆ క్రమంలో అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని పిలవడం ఫ్యాషన్ అయిపోయిందంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. అన్ని సార్లు దేవుడి పేరు తలిస్తే.. స్వర్గం లోకం సంప్రాప్తిస్తోందంటూ ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశాయి. ఆ క్రమంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల దాడితోపాటు నిరసనలు సైతం చేపట్టారు.

## భారీగా కురిసిన మంచు..
## చిక్కుకున్న వెయ్యి వాహనాలు, పర్యాటకులు



హిమాచల్ ప్రదేశ్‌లో భారీగా కురుస్తున్న తెల్లటి మంచు దుప్పటితో కష్టాలు పెరుగుతున్నాయి. విపరీతంగా కురుస్తున్న మంచు కారణంగా మనాలి సోలాంగ్ నాలా, అటల్ టన్నెల్ మధ్య సుమారు 1000 వాహనాలు నిలిచిపోయాయి. రాత్రి నుంచి రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అటల్ టన్నెల్ నుంచి మనాలిలోని సోలాంగ్ నాలా వరకు లేహ్ మనాలి జాతీయ రహదారిపై మంచు భారీగా కురిసింది. దీంతో వాహనాలు జారిపోయి సొరంగం దగ్గర అనేక వాహనాలను ఆపవలసి వచ్చింది. ఇదే సమయంలో మంచు దృష్యాలను చూసేందుకు అక్కడికి చేరుకున్న పర్యాటకులు ఇబ్బందులు పడ్డారు.

**ఇతర ప్రాంతాలకు**

మరికొంత మంది అటల్ టన్నెల్ సమీపంలోని లాహౌల్ స్పితి సందర్శనకు వెళ్లాలని చూసిన పర్యాటకులను పోలీసులు నిలిపివేశారు. ఆ తర్వాత హిమపాతంలో చిక్కుకున్న పర్యాటకులను పోలీసులు రక్షించారు. లాహౌల్ స్పితిని సందర్శించేందుకు సోమవారం మనాలికి 12 వేల మంది పర్యాటకులు వచ్చారు. ఆ సమయంలో పర్యాటకులు అటల్ టన్నెల్, కోక్సర్, సిస్సు ఇతర ప్రాంతాలకు చేరుకున్నారు. అయితే మధ్యాహ్నం తరువాత వాతావరణం మారిపోయింది. పర్యాటకులందరూ అక్కడ చిక్కుకుపోయారు. లాహౌల్ స్పితి పోలీసుల నుంచి అందిన సమాచారం ప్రకారం డిసెంబర్ 23న ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మొత్తం 6178 వాహనాలు సొరంగం దాటాయి. ఇందులో 3530 వాహనాలు పర్యాటకులవి.

**మంచు కురుస్తున్న నేపథ్యంలో**

రోడ్లపై మంచు కారణంగా కొన్ని ప్రదేశాలలో రోడ్లు బ్లాక్ చేయబడ్డాయి. కొన్ని చోట్ల వాహనాలు జారడం ప్రారంభించాయి. ఫలితంగా దక్షిణ పోర్టల్ నుంచి ఉత్తర పోర్టల్ ఆఫ్ అటల్ టన్నెల్ వరకు వెయ్యి మందికి పైగా పర్యాటకులు మంచులో చిక్కుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి వాహనాలను తప్పించారు. దీంతో మైదాన ప్రాంతాల్లో చాలా మంది డ్రైవర్లు మంచు కురుస్తున్న సమయంలో వాహనాలు నడపలేక పోవడంతో వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

**ఇరువైపులా వాహనాలు**

సాయంత్రం హిమపాతం ప్రారంభమైన వెంటనే మనాలి వైపు వెళ్లాలనుకునే పర్యాటకులను ఆపివేశారు. అదే సమయంలో బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యాటకులు మంచు మీద డ్రైవింగ్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీని కారణంగా వారి వాహనాలు జారిపడి ఇరుక్కుపోతున్నాయి. దీంతో సొరంగం దగ్గర చాలాసేపు ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు 1000 వాహనాలు ఇక్కడ నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. సొరంగ మార్గం నుంచి మనాలి వైపు సోలాంగ్ నాలా వరకు చాలా చోట్ల వాహనాలు జారిపోయాయి. అతి కష్టం మీద వాహనాలకు క్రమంగా దారి మళ్లించారు. రాత్రంతా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ఆ తర్వాత హిమపాతంలో చిక్కుకున్న పర్యాటక వాహనాలను రక్షించగలిగారు.

## ప్రధాని మోదీపై అమెరికా సింగర్ పొగడ్తలు..
## క్రిస్మస్ శుభాకాంక్షలు



భారత ప్రధాని నరేంద్రమోదీని ఆఫ్రికా-అమెరికా సింగర్, నటి మేరీ మిల్బన్ మంగళవారం పొగడ్తల్లో ముంచెత్తారు. ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ జీసస్ క్రీస్ట్‌ను పార్థించడాన్ని ఆమె ప్రశంసించారు. మోదీకి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ప్రధాని మోదీ తాజాగా దేశంలోని క్యాథలిక్ చర్చి హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. దానిపై సింగర్ మేరీ మిల్బన్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో స్పందించారు. 'మీకు శుభాకాంక్షలు. జీసస్ క్రీస్ట్ ఒక గొప్ప బహుమతి. ప్రేమకు ఉదాహరణ. ఇండియన్ బిషప్స్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో మీరు బహిరంగంగా నా రక్షకుడు క్రీస్తును ప్రార్థించినందుకు కృతజ్ఞతలు. వేడుకల్లో మీ మాటలు నా హృదయాన్ని తాకాయి. భారత్‌లోని సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు' అని మేరీ మిల్బన్ పేర్కొన్నారు. అందుకు ప్రధాని మోదీ స్పందిస్తూ.. క్రీస్తు బోధనలు సమాజానికి ప్రేమ, శాంతి, సోదరభావాన్ని నేర్పాయని రాసుకొచ్చారు. ఆ స్ఫూర్తిని బలోపేతం చేసేందుకు మనందరం కృషి చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. కాగా మేరీ మిల్బన్ ప్రధాని మోదీని తొలిసారి 2023 జూన్‌లో ఆమెరికాలో కలిశారు. మోదీ అమెరికా పర్యటన సందర్భంగా వాషింగ్టన్‌లోని రొనాల్డ్ రీగన్ బిల్డింగ్‌లో మేరీ మిల్బన్ భారత జాతీయ గీతాన్ని ఆలపించారు. జాతీయ గీతం ఆలాపన అనంతరం మిల్బన్ ప్రధాని మోదీ పాదాలను తాకి నమస్కరించారు. ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ చర్య ద్వారా ఆమె ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించారు. ఇటీవల మరో కార్యక్రమంలో కూడా మిల్బన్.. మహిళా సాధికారత కోసం మోదీ చేస్తున్న కృషిని కొనియాడారు. మణిపూర్‌లో హింసాకాండ సాగుతున్న సమయంలో కూడా మిల్బన్ మోదీని పొగిడారు.

## అల్లు అర్జున్ వెనుక ఒక శక్తి ఉంది.. రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు జరుగుతున్నాయి: న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద ప్లాన్ వేశారన్న శ్రీనివాస్ రెడ్డి**

**వారం రోజుల్లో బీఆర్ఎస్, బీజేపీ ఆ పని కానిచ్చేయాలనుకుంటున్నాయని వ్యాఖ్య**

**బాధిత కుటుంబానికి అండగా నిలవాలని విన్నపం**



సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హీరో అల్లు అర్జున్ వెనుక ఒక మహా శక్తి ఉందని ఆయన అన్నారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద ప్లాన్ వేశారని... ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు ఆ పని పూర్తి చేయాలనుకుంటున్నాయని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. అల్లు అరవింద్ కుటుంబాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలు ఉన్నాయని... బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సింది తెలంగాణ సమాజమేనని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచే వారే నిజమైన తెలంగాణవాదులు అని చెప్పారు. సినీ పరిశ్రమకు అండగా నిలిచిన వాళ్లు తెలంగాణ ద్రోహులుగా నిలిచిపోతారని అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తనపై ఎవరైనా ఎలాంటి కేసులు పెట్టినా ఎదుర్కొనేందుకు తాను సిద్ధమని చెప్పారు.

# విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్

**గ్వాలియర్:** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చైన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది. ఎస్ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.




**గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..**

ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

**ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..**

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (%=ఙూా%) పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

## వచ్చే నెల 9న జేపీసీ మీటింగ్




'వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అల్లు అర్జున్‌పై ప్రశ్నల వర్షం

-మొదటిపేజీ తరువాయి

అల్లు అర్జున్ ను మరోసారి పోలీసులు విచారణకు పిలిపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 4 న సంధ్య థియేటర్ దగ్గర జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోలు చూపిస్తూ పోలీసులు ప్రశ్నలు అడగ్గా, అల్లు అర్జున్ సైలెంట్ గా కూర్చున్నట్టుగా తెలుస్తోంది. ఈ రోజు ఉదయాన్నే మొదలైన విచారణ ఇంకా కొనసాగుతోంది. అల్లు అర్జున్ ను ఇప్పటికే పోలీసులు 18 ప్రశ్నలు అడిగినట్టుగా తెలుస్తోంది. అందులో భాగంగా అల్లు అర్జున్ చెప్పే ప్రతి ఆన్సర్ ను వీడియో ద్వారా రికార్డ్ చేస్తున్నారని సమాచారం. కేవలం వీడియో రికార్డు మాత్రమే కాదు, అల్లు అర్జున్ స్టేట్మెంట్ ను మరోవైపు టైపింగ్ కూడా చేస్తున్నారని తెలుస్తోంది.అయితే విచారణలో భాగంగా సంధ్య థియేటర్ లోపలికి అల్లు అర్జున్ వస్తున్న వీడియో, ఆ తర్వాత థియేటర్ లోపల ఆయన కూర్చున్న వీడియో, బయటకు వెళ్తున్న వీడియోలను అల్లు అర్జున్ కు పోలీసులు చూపించారని సమాచారం. ఆ వీడియోలను చూపించి ప్రశ్నలు అడగడంతో అల్లు అర్జున్ మౌనం వహించినట్టుగా తెలుస్తోంది. అయితే రేవతి మృతిపై పోలీసుల వద్ద అల్లు అర్జున్ విచారం వ్యక్తం చేస్తూ, ఇలా జరుగుతుందని ఊహించలేదు తప్పు జరిగింది అని సమాధానం చెప్పారని అంటున్నారు.అంతేకాకుండా తన పిఆర్ టీం తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే, ఇలాంటి ఘటన జరిగేది కాదని, 50 మందికి పైగా బౌన్సర్లను పెట్టడం తప్పేనని అల్లు అర్జున్ విచారణలో ఒప్పుకున్నట్టుగా సమాచారం. దీంతో పోలీసులు సీన్ రీ కన్స్ట్రక్షన్ వద్దని డిసైడ్ అయ్యారని తెలుస్తోంది. ప్రస్తుతానికి విచారణ ఇంకా కొనసాగుతుండగా, ఈరోజు మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగే అవకాశం ఉందని సమాచారం.ఇక ఇప్పుడు సర్వత్రా అల్లు అర్జున్ గురించే చర్చ నడుస్తోంది. లోకల్ మీడియా నుంచి నేషనల్ మీడియా దాకా ఎక్కడ చూసినా ఇదే టాక్. చాలామంది సెలబ్రిటీలు అల్లు అర్జున్ అరెస్ట్ కరెక్ట్ కాదు అంటుంటే, కొంతమంది రాజకీయ నాయకులు టీఎస్ ప్రభుత్వం కావాలనే బన్నీని టార్గెట్ చేస్తోందని అంటున్నారు.



మొత్తానికి ఇప్పుడు సినిమా వర్సెస్ ప్రభుత్వం అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఈ విచారణ తర్వాత పోలీసులు ఏం చేయబోతున్నారు? ఈ కేసు విషయంలో అల్లు అర్జున్ ఎలా తప్పించుకోబోతున్నారు? అన్నది ఆసక్తకరంగా మారింది.

**ఏ-12 నుంచి ఏ-17 మధ్య అల్లు అర్జున్ సెక్యూరిటీ టీమ్**

హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు పుష్ప-2ను నిర్మించిన మైత్రీ మూవీస్‌ను ఏ-18గా చేర్చారు. ఈ కేసులో అల్లు అర్జున్ ఏ-11గా ఉన్నారు. ఏ-1 నుంచి ఏ-8 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యం, మేనేజర్, ఏ-9, ఏ-10గా థియేటర్ సెక్యూరిటీ, ఫ్లోర్ ఇంఛార్జ్‌లను నిందితులుగా చేర్చారు. ఏ-12 నుంచి ఏ-17 వరకు అల్లు అర్జున్ బౌన్సర్లను, ఫ్యాన్స్ అసోసియేషన్ నేతను చేర్చారు.

**తొక్కిసలాట కేసులో నిందితులు వీరే...**

ఏ-1గా అగమాటి పెదరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ-2గా అగమాటి చిన్నరామిరెడ్డి (థియేటర్ ఓనర్), ఏ3గా ఎం.సందీప్(పార్ట్‌నర్), ఏ-4గా సుమిత్ (పార్ట్‌నర్), ఏ-5గా అగమాటి వినయ్ (పార్ట్‌నర్), ఏ-6గా అశుతోష్ రెడ్డి (పార్ట్‌నర్), ఏ-7గా రేణుకాదేవి (పార్ట్‌నర్), ఏ-8గా అరుణారెడ్డి (పార్ట్‌నర్), ఏ-9గా నాగరాజు (మేనేజర్), ఏ-10గా విజయ్‌చందర్ (లోయర్ బాల్కానీ ఇన్‌చార్జ్) ఉన్నారు. ఏ-11గా అల్లు అర్జున్, ఏ-12గా సంతోష్ (అల్లు అర్జున్ పీఏ), ఏ-13గా శరత్ బన్నీ (అల్లు అర్జున్ మేనేజర్), ఏ-14గా రమేశ్ (సెక్యూరిటీ టీమ్), ఏ-15గా రాజు (సెక్యూరిటీ టీమ్), ఏ-16గా వినయ్ కుమార్(ఫ్యాన్స్ అసోసియేషన్), ఏ-17గా ఫర్వేజ్(బాడీగార్డ్), ఏ-18గా మైత్రీ మూవీస్ నిర్మాతలను రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్ సైట్, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. ఇవాళ(మంగళవారం) ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ సచివాలయంలో అధికారులతో కీలక భేటీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు



వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామన్నారు. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95 శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అన్నారు. త్వరలో విధివిధానాలు ప్రకటిస్తామన్నారు. 80 లక్షల మంది ఇందిరమ్మఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ యాప్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తామని అన్నారు. ఇందిరమ్మఇళ్ల కోసం ప్రత్యేక డిజైన్ అంటూ ప్రభుత్వం ఏం నిర్ణయించలేదని చెప్పారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు నిర్మించుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

టోల్ ఫ్రీ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెబ్ సైట్‌లో నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్టీల్, సిమెంట్, ఇసుకపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. ఇళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కేసీఆర్ ప్రభుత్వానికి లేదని అన్నారు. పేదవాడు అయితే పింక్ షర్ట్ వేసుకున్నా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకంగా ఉండేందుకు విజిలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## సర్వే ఆధారంగా పథకాలు

-మొదటిపేజీ తరువాయి

సంఖ్య, వారి ఆర్థిక స్థితి, ఇతరుల సంఖ్యను కూడా ఈ డేటా ప్రభుత్వం తెలుసుకోవడానికి అనుమతిస్తుంది. అదేవిధంగా, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారి సమగ్ర మదింపును సిద్ధం చేయడానికి కూడా ఈ డేటా అధికారులకు సహాయపడుతుంది. ఈ డేటా పేదలు ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి సహాయపడుతుంది. విద్యార్థులు, మహిళలు, వృద్ధుల కోసం రూపొందించిన సంక్షేమ కార్యక్రమాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది.

## టాలీవుడ్ ఏపీకి వెళ్లొద్దు.. వైరల్ అవుతున్న మంత్రి రిక్వెస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణలో పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన ఘటన రాజకీయం రంగు పులుముకుంటోంది. ఈ ఘటనలో రేవంతి అనే మహిళ మరణించింది. ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై తెలంగాణ సీఎం అసెంబ్లీలో ప్రకటన చేయడం.. తర్వాత అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో వివాదం మొదలైంది.తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి విడుదలైన పుష్ప 2 సినిమా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రికార్డులు కొల్లగొడుతోంది. అయితే ఘన విజయాన్ని తెలుగు ఇండస్ట్రీ ఎంజాయ్ చేయలేకపోతోంది. ముఖ్యంగా సినిమా హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ సంబరాలకు దూరంగా ఉంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం బెనిఫిట్‌షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనే కారణం. బెనిఫిట్ సో చూసేందుకు డిసెంబర్ 4న అర్ధరాత్రి అర్లు అర్జున్ థియేటర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందింది. ఆమె కొడుకు రోహిత్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ

# రెవెన్యూ శాఖలోకి మళ్లీ జేఆర్వోలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారులను మళ్లీ నియామించేందుకు సర్కార్ అడుగులు వేస్తుంది. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించింది. ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండేలా 'జూనియర్ రెవెన్యూ అధికారి (జేఆర్ఓ)' పేరిట పోస్టులను భర్తీ చేయనుంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 10,911 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించనుంది. ఈ పోస్టుల భర్తీకి గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసి, ఇతర శాఖల్లోకి మార్చిన వారి నుంచి ఆప్షన్లు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నవీన్ మిత్తల్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వీఆర్వో వ్యవస్థ రద్దుకు ముందు ఆ పోస్టుల్లో పనిచేసినవారు, వీఆర్ఏలుగా పనిచేస్తూ వివిధ శాఖల్లోకి పంపిన వారికి ఈ నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుంది. డిగ్రీ అర్హత కలిగిన మాజీ వీఆర్వో, వీఆర్ఏలను నేరుగా ఈ పోస్టుల కోసం రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నారు. ఈ ప్రకారంగా చూస్తే రాష్ట్రంలో 3,600 మంది మాజీ వీఆర్వోలు, 2,000 మంది వరకు మాజీ వీఆర్ఏలకు అర్హత ఉన్నట్టు తేలింది. మిగతా సుమారు 5,300 పోస్టులను ఏ విధంగా భర్తీ చేయాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఇంటర్



పూర్తిచేసిన వారు, ముఖ్యంగా ఇంటర్మీడియట్‌లో గణిత శాస్త్రం చదివిన వారిని కూడా నేరుగా తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాదు వీరిలో కొందరిని సర్వేయర్లుగా నియమించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇంటర్ పూర్తి చేసిన మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలను సర్వేయర్లుగా నియమించే అవకాశం ఉంది. ఇలా నేరుగా భర్తీ చేసే జూనియర్ రెవెన్యూ అధికారి, సర్వేయర్ పోస్టుల్లో మిగిలిన వాటిని రాతపరీక్ష నిర్వహించి భర్తీ చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. అయితే ఈ పోస్టుల్లో చేరేందుకు మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలు సుముఖత వ్యక్తం చేస్తేనే వారినే జూనియర్ రెవెన్యూ అధికారులుగా నియమించనున్నారు. 2022కు ముందు రాష్ట్రంలో 5వేల మందికిపైగా 'గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో)'లు ఉన్నారు. అయితే రెవెన్యూ శాఖలో అవినీతిని నియంత్రించడానికి గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. ఆ పోస్టుల్లో ఉన్నవారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి పంపింది. దాదాపు 70 మంది కోర్టును ఆశ్రయించగా వారంతా రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్నారు. మిగతా వారంతా వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. ఇలా వివిధ శాఖల్లోకి వెళ్లిన వీఆర్ఏలలో కూడా సుముఖత వ్యక్తం చేసినవారిని మాత్రమే మళ్లీ రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నారు.

## దేశ ప్రజల గుండెల్లో గాయమైంది

-మొదటిపేజీ తరువాయి

తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు.

**అంబేద్కర్‌పై ద్వేషం బయటపడింది: కొప్పుల రాజు**

ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు.

**అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి: భట్టి**

మరోవైపు ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమీషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## కేసీఆర్, హరీశ్‌రావుకు ఊరట

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు హైకోర్టులో ఊరట లభించింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్‌లు కుంగిన ఘటనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను జనవరి 7వ తేదీకి వాయిదా వేస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆర్డర్స్ సరిగా లేవని న్యాయమూర్తి జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగడంపై క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి కోర్టు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు మరో ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. నోటీసులపై కేసీఆర్, హరీశ్ రావులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారించిన కోర్టు, భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేసింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగ్గా లేవని హైకోర్టు పేర్కొంది. తదుపరి విచరాణను జనవరి 7కు వాయిదా వేసింది.

**సవాల్ చేస్తూ పిటిషన్**



కాళేశ్వరం ప్రాజెక్టు భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వమే కారణమని, ప్రజాధనం భారీగా దుర్వినియోగం అయినందువల్ల దీనిపై సమగ్రమైన విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి 2023 నవంబరు 7న భూపాలపల్లి ప్రధాన మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ తమ పరిధిలోకి రాదంటూ జనవరిలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు పిటిషన్ కొట్టివేయగా, దాన్ని సవాల్ చేస్తూ పిటిషనర్ అప్పుడే భూపాలపల్లి జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీంతో జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. ఆదేశాలు సస్పెండ్ : భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు విచారణ అర్హతలేదని హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ జిల్లా కోర్టు ఆదేశాలను సస్పెండ్ చేశారు. తదుపరి విచారణను జనవరి 7కు వాయిదా వేసింది.

## అల్లు అర్జున్‌పై వేధింపులకు కారణం అదే.. డీకే అరుణ సంచలన కామెంట్స్

**హైదరాబాద్ :** ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేధించడం వెనుక అసలు మతలబు వేరే ఉందని.. అది త్వరలో తేలుతుందంటూ బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో ఎంపీ మాట్లాడుతూ.. ఇలాంటి కక్ష సాధింపు దోరణిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. అసెంబ్లీలో అసలు సమస్యలు లేవన్నట్లు ఎంఐఎం వాళ్ళతో అడిగించుకుని మరీ సీఎం సభలో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు పంపించే అంశంలో ఎక్కడో చెడిందని.. అందుకే అల్లు అర్జున్‌ను టార్గెట్ చేసినట్లు ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కచ్చితమైన కారణం ఉంటుందన్నారు. మంత్రి సీతక్క తెలుసుకోవాల్సిన అంశం ఏంటంటే పోలీసులను హీరోలుగా చూపిస్తూ చాలా సినిమాలు వచ్చాయన్నారు. ఏడాదిలో ఇచ్చిన హామీలపై జనం ఎక్కడ అడుగుతారో అని రేవంత్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అల్లు అర్జున్ ఇంటి మీద దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన ఇంటి మీద దాడి చేసిన వాళ్ళల్లో రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం వాళ్ళే ఉన్నారని తెలిపారు. అంటే దీని వెనక ఇంకా ఏదో బలమైన కారణం ఉందని సందేహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి కానీ ఇలా చిల్లర పాలిటిక్స్ చేయద్దు అంటూ ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

**పోలీసుల ఎదుట అల్లు అర్జున్**

మరోవైపు సంధ్యా థియేటర్ వద్ద తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన ఘటనపై అల్లు అర్జున్.. పోలీసుల విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీంతో ఈరోజు ఉదయం చిక్కపల్లి పోలీస్‌స్టేషన్‌కు అల్లు అర్జున్ వెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్‌ను పోలీసులు పలు ప్రశ్నలు సంధిస్తున్నట్లు తెలుస్తోంది. గంటకు పైగా విచారణ సాగుతోంది. అల్లు అర్జున్ ఇస్తున్న స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేస్తున్నారు. కేసు విచారణను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌కు హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే సంధ్యా థియేటర్ ఘటనపై సీఎం రేవంత్ అసెంబ్లీలో మాట్లాడిన మరుసటి రోజే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టారు.

# సంపాదకీయం

## సమాఖ్యతత్వానికి వ్యతిరేకం

# జమిలి ఎన్నికలు

రాజ్యాంగ రూపకల్పన 75వ వార్షికోత్సవ సందర్భంగా దాన్ని రక్షించే విషయమై బీజేపీ నేతలు ఉపన్యాసాలు దట్టించిన రెండు రోజులలోపే మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని దాంట్లోని సమాఖ్య వ్యవస్థనూ దెబ్బ తీసేందుకు ఒక రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. ఇందుకోసం రెండు బిల్లులు సభలో ప్రవేశ పెట్టారు. ఒకటి రాజ్యాంగం 129వ సవరణ బిల్లు, మరొకటి కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించాలని ఈ బిల్లులు ప్రతిపాది స్తున్నాయి.రాజ్యాంగ సవరణ బిల్లు మూడు అధికరణాలను సవరించి ఒక కొత్త నిబంధనను రాజ్యాంగంలో ప్రవేశ పెడుతుంది. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించేందుకై మార్గం సుగమం చేయడమే వీటి ఉద్దేశం. ఇందుకోసం రాజ్యాంగం లోక్‌సభకూ రాష్ట్రాల శాసనసభలకు ఇచ్చిన అయిదేండ్ల కాలవ్యవధిని తీసివేయడం జరుగుతుంది. మొదటి విషయం అన్ని రాష్ట్రాల శాసనసభలకు అయిదేండ్ల కాల పరిమితి ముగియగానే రాష్ట్రపతి ప్రకటించిన తేదీ ప్రకారం లోక్‌సభతో పాటు ఏకకాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ఒకే సమయా నికి తీసుకురా వాలంటే అన్నీ ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా కాల వ్యవధినీ లోక్‌సభ అయిదేళ్ల గడువుతోపాటే ముగించాలి. అందుకోసం కొన్ని శాసనసభల అయిదేండ్ల కాలవ్యవధి ఏకకాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ముందుగానే ముగిసేలా కుదించేయాలి. అయిదేండ్ల పదవీ కాలానికి ఎన్నికైన రాష్ట్రాల శాసనసభలపై ఇది మొదటి వేటు. మరో విషయం–లోక్‌సభకూ లేదా రాష్ట్రాల శాసనసభలకు ఇస్తున్న రాజ్యాంగం అయిదేండ్ల పదవీ కాలానికి ఇకపై గ్యారంటీ ఏమీ వుండదు. లోక్‌సభ అయిదేండ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన పరిశేష పదవీకాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుందని ఒక సవరణ చెబుతున్నది. అంటే లోక్‌సభ అయిదేండ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన రెండేళ్ల పదవీ కాలం మాత్రమే ఉనికిలో వుంటుంది. రాష్ట్రాల శాసనసభల విషయంలోనూ ఇదే విధమైన సవరణ తీసుకొచ్చారు. ఒక రాష్ట్ర శాసనసభ మధ్యలోనే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పరిశేష పదవీ కాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర శాసనసభ మూడేండ్లకే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పదవీ కాలానికి అంటే రెండేండ్లకు మాత్రమే ఎన్నిక జరుగుతుంది. అందువల్ల ఎన్నికైన పార్లమెంటు లేదా శాసనసభ్యుడికి పూర్తి అయిదేండ్ల పదవీ కాలం వుండదు. ఇది రాజ్యాంగం నిర్దేశించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక నిర్మాణానికే వ్యతిరేకం. ఈ విధంగా రాష్ట్ర శాసనసభ కాల వ్యవధిని ముక్కలు చేయడం సమాఖ్య విధానంపైనా ఎన్నికైన సభ్యుల హక్కులపైన తీవ్ర ప్రభావం చూపిస్తుంది. శాసనసభల అయిదేళ్ల పదవీ కాలం అనే ప్రాథమిక హక్కునే ఛిద్రం చేయడంతో రాష్ట్రాల సమాఖ్యలో ప్రతిబింబించే సమాఖ్య (ఫెడరల్) చట్రం బలహీనమైపోతుంది. అంతేగాక కేంద్రంలోని ప్రభుత్వం, పాలించే పార్టీ కుయుక్తులకు తలుపులు తీసినట్టవుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర ప్రభుత్వ పతనం వల్ల ఆ శాసనసభ నాలుగేండ్ల పదవీ కాలం తర్వాత రద్దయిపోతే మిగిలిన ఒక్క ఏడాది కోసమే శాసనసభ ఎన్నిక జరపడం అర్థరహిత మవుతుంది. దీనివల్ల ప్రభుత్వం పడిపోకుండా బేరసారాలు జరపడం, లేదంటే రాష్ట్రపతి పాలన విధింపును ఆహ్వానించడమే అవుతుంది. ఫెడరలిజం అంటే అంతరార్థం వైవిధ్య భరితమైన భిన్నత్వంతో కూడిన భాషా సాంస్కృతిక పరిస్థితులనూ రాజకీయ బహుళత్వాన్ని గుర్తించడమే. లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ బ్రహ్మముడి వేయడమంటే ఒకే కేంద్రీకృత వ్యవస్థలో వాటన్నిటిని నిర్బంధంగా బిగించడమే అవుతుంది. వేర్వేరు సమయాల్లో వచ్చే రకరకాల ఎన్నికల వల్ల వృథా అవుతున్న ఖర్చును తగ్గిస్తుందనేది 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' ప్రతిపా దకులు ముందుకు తెస్తున్న ఒక ప్రధానమైన వాదన. అయితే ఇప్పుడు ప్రతిపాదిస్తున్నట్టుగా లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ కలగలిపే సవరణ వల్ల స్వల్ప వ్యవధిలోనే అనవసరంగా ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.ఇప్పుడు ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ ప్రకారం ఒక రాష్ట్ర శాసనసభ అయిదేండ్ల కాలానికి ఎన్నికవుతుంది. ఆ ప్రభుత్వం పడిపోతే మిగిలిన పదవీ కాలానికి ఎన్నిక జరుగుతుంది. ఫలితమేమంటే అయిదేండ్లలో మిగిలిన కాలం గడచిపోగానే మరో ఎన్నిక వస్తుంది. అంటే అయిదేళ్ల కాలంలో మూడు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇదే గనక లోక్‌సభ స్థాయిలో జరిగేట్టయితే దేశ వ్యాపితంగా అయిదేండ్ల కాలంలో మూడుసార్లు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇలాంటి అర్థ రహితమైన పరిస్థితి ఎన్నికల ఖర్చును అనేక రెట్లు పెరగడానికే దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ గనక ఏదైనా రాష్ట్రంలో ఎన్నికలు ఆలస్యంగా జరపాలని భావిస్తే అందుకు అధికారమిచ్చే మరో నిబంధన కూడా ప్రవేశపెట్టిన సవరణలో వుంది. ఎన్నికల కమిషన్ సిఫార్సును రాష్ట్రపతి అమలు చేయాల్సి వుంటుంది. సమాఖ్య విధానంలో వుండే ఒక ప్రాథమిక హక్కునే వమ్ముచేయడానికి ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తే సమాఖ్య విధానంలో ప్రాథమిక హక్కునే వమ్ము చేసే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. బీజేపీ పాలకుల కుహనా జాతీయ హిందూత్వ భావజాలమే ఈ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానానికి ప్రేరణగా వుంది. నిరంకుశ కేంద్రీకృత రాజ్యం కోసం అర్రులు చాస్తున్న భావజాలమిది. సమాఖ్య వ్యవస్థకూ వైవిధ్యానికీ, బహుళత్వానికి బద్ధ విరుద్ధమైన భావజాలమిది. అధికార కేంద్రీకృత రాజ్యాన్ని రుద్దడంలో భాగంగానే మోడీ ప్రభుత్వం ఈ బిల్లులను ముందుకు తెచ్చింది. పద్దెనిమిదో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ, ఎన్‌డిఎ కూటమికి లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజార్టి లేకుండా పోయింది. రాజ్యసభలోనే అదే పరిస్థితి. రాజ్యాంగ సవరణలు చేయాలంటే ఉభయ సభల్లోనూ హాజరై ఓటేసిన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజార్టీ ఉంటేనే ఆమోదం పొందగలుగుతుంది. అంతేగాక సభలో వున్న సభ్యుల్లో సగం మంది సవరణకు అనుకూలంగా ఓటేయాలి. ఆ విధమైన మెజార్టీ లేకుండానే బిల్లులను సభలో ప్రవేశపెట్టి, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు. ఈ అంశాన్ని పార్లమెంటులో ఏదోవిధంగా చర్చలో పెట్టి రాజకీయ ప్రచారం చేసుకోవడం, భవిష్యత్తులో ఎప్పు డైనా అనుకూలమైన సమయం కలిసి వస్తుందేమో వేచి చూడటం లక్ష్యంగానే ఇది జరిగింది. ప్రజాస్వా మ్యానికి, సమాఖ్యతత్వానికి వ్యతిరేకమైన ఈ సవరణ బిల్లుల స్వభావాన్ని గురించి విస్తృతంగా ప్రచారం చేయడం, ప్రజల్లో ఎండగట్టడం అత్యావశ్యకం.

# అజాత శత్రువు అటల్‌జీ




రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న గొప్ప నాయకుడు వాజ్ పెయి. ప్రజా సేవ కోసం బ్రహ్మచారిగా ఉండిపోయి... తన జీవితం మొత్తం దేశం కోసం అంకితం చేశారు. రెండు సీట్ల పార్టీని దేశ రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీగా మలచిన అపర చాణుక్యుడు. పార్లమెంట్ సాక్షిగా నెహ్రూలాంటి నేతల్ని సైతం గడగడలాడించారు. హీటెక్కించే ప్రసంగాలు చేయడంలోనే కాదు.. హాస్యం పండిచండంలోనూ ఆయనకు ఆయనే సాటి. ప్రసంగాల్లో... చట్ట సభల్లో మధ్యమధ్యలో కవిత్వాన్ని కలగలిపి అందరితో శెభాష్ అనిపించుకున్నారు. ఆయన వాగ్ధాటి ఎలాంటిదంటే.. భారత ప్రధానిగా ఉన్న నెహ్రూనే ఓ సందర్భంలో.. అటల్ జీ దేశానికి ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని, దాని మిత్రపార్టీలను ధీటుగా ఎదుర్కొని.. మిత్రపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అధికారం హస్తగతం చేసుకున్న నేత వాజ్‌పేయి. ప్రధానిగా పూర్తి పదవీకాలం పూర్తి చేసిన తొలి కాంగ్రెసేతర నేతగా వాజ్‌పేయి నిలిచారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ నుంచి వచ్చినా... బీజేపీ లీడర్ గా ఎదిగినా.. అన్నివర్గాల ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి అటల్ బీహారీ వాజ్ పేయి. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఎన్డీయే కూటమికి సెక్యూలర్ ఫేస్ ఇవ్వడానికి ఎంతగానో కృషిచేశారాయన. అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924 న గ్వాలియర్ లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. ఆయన తాత పండిట్ శ్యాం లాల్ వాజపేయి వారి పూర్వీకుల నివాస ప్రాంతమైన ఉత్తరప్రదేశ్ లోని బటేశ్వర్ నుండి గ్వాలియర్ లోని మొరీనాకు వలస వెళ్ళాడు. ఆయన తండ్రి కృష్ణబిహారీ వాజపేయి గ్వాలియర్ ప్రాంతంలో ఒక ఉపాధ్యాయుడు, కవి. వాజపేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేశాడు. గ్వాలియర్ విక్టోరియా కళాశాల (ప్రస్తుతం లక్ష్మీబాయి కళాశాల)లో చేరి హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్ట భద్రుడైనాడు. కాన్పూరు లోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాలనుండి రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ పట్టాను పొందాడు. ఎం.ఎ డిగ్రీని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు. వాజపేయి గ్వాలియర్లో ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్య కుమార్ సభతో తన సామాజిక కార్యశీలతను ప్రారంభించి, 1944లో ఆ విభాగానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన 1939 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.)లో కూడా చేరాడు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940–44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో "పూర్తి స్థాయి సేవకుడు" అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయ శాస్త్ర విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు. రాష్ట్రీయ స్వయంసేయక్ సంఘ్ విస్తారక్ గా ఉత్తరప్రదేశ్ వెళ్ళిన వాజపేయి, అక్కడ దీన్ దయాళ్ ఉపాధ్యాయ నడుపుతున్న "రాష్ట్రధర్మ" (హిందీ మాసపత్రిక), "పాంచజన్య" (హిందీ వారపత్రిక) పత్రికలలోను, స్వదేశ్", "వీర్ అర్జున్" వంటి దిన పత్రికలలోనూ పనిచేయటం ప్రారంభించాడు. వాజపేయి జీవితాంతం బ్రహ్మచారిగా జీవించాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్‌తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయ మేర్పడింది. 1951 లో క్రొత్తగా ఏర్పడిన భారతీయ జనసంఘ్ అనే హిందూ దక్షిణ పక్ష రాజకీయ పార్టీలో పనిచేయడానికి, దీన్ దయాళ్ ఉపాధ్యాయతో పాటు వాజపేయిని ఆర్.ఎస్.ఎస్ నియమించింది. ఇది ఆర్.ఎస్.ఎస్ తో కలిసి పనిచేస్తున్న రాజకీయ పార్టీ. ఆయన ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పార్టీ ఉత్తర విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాడు. అనతి కాలంలోనే జనసంఘ్ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అనుయాయిగా, సహాయకునిగా మారాడు. 1957లో వాజపేయి బల్రామ్‌పూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆయన వాగ్ధాటి మూలంగా, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏదో ఒకరోజు వాజపేయి దేశ ప్రధాని అవుతాడని ఊహించాడు. ఆయనకు గల వాగ్ధాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్‌లో ముఖ్యనేతగా ఎదిగాడు. దీన్దయాళ్ ఉపాధ్యాయ మరణానంతరం జనసంఘ్ మొత్తం బాధ్యత, యువ వాజపేయిపై పడింది. 1968 లో జనసంఘ్ జాతీయ అధ్యక్షునిగా ఎదిగాడు. నానాజీ దేశ్‌ముఖ్, బాల్‌రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీ లతో కలిసి జనసంఘ్‌ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించాడు. 1975, 1977 ల మధ్య, భారత జాతీయ కాంగ్రెసు పార్టీకి చెందిన ప్రధాని, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జన్సీ కాలంలో అనేకమంది విపక్ష నాయకులతో పాటు అరెస్టు అయ్యాడు. 1977 లో సంఘ సంస్కర్త జయప్రకాశ్ నారాయణ్, కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా సంఘటితమై పోరాడటానికి, అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు ఇచ్చిన పిలుపు మేరకు, వాజపేయి జనసంఘ్‌ను క్రొత్తగా ఏర్పడిన సంకీర్ణ కూటమి, జనతాపార్టీలో విలీనం చేశాడు. 1977 సార్వత్రిక ఎన్నికలలో జనతా పార్టీ విజయం తరువాత ఆయన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశాడు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఐక్యరాజ్య సమితి యొక్క సర్వప్రతినిధి సభలో హిందీలో ప్రసంగించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచాడు. 1979లో జనతా ప్రభుత్వం కూలిపోయే నాటికి వాజపేయి, స్వతంత్రంగా గౌరవప్రథమైన రాజకీయవేత్తగా, అనుభవజ్ఞుడైన నాయకునిగా ఎదిగాడు. వాజపేయి, జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ల నుండి వచ్చిన తన సహచరులను, ముఖ్యంగా దీర్ఘకాల స్నేహితులైన ఎల్.కె.అద్వానీ, భైరాన్ సింగ్ షెకావత్ లను కలుపుకొని 1980 లో భారతీయ జనతా పార్టీని ఏర్పరచి, మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేసాడు. జనతా ప్రభుత్వం తర్వాత వచ్చిన ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వానికి బలమైన విమర్శకునిగా అవతరించాడు. 1995 నవంబరులో ముంబాయిలో జరిగిన బి.జె.పి సమావేశంలో బి.జె.పి అధ్యక్షుడైన లాల్ కృష్ణ అద్వానీ వాజపేయిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాడు. 1996 మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బి.జె.పి విజయం సాధించింది. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ప్రోక్రాన్ అణు పరీక్షలు జగిపారు. ఢిల్లీ–లాహోర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించారు. కార్గిల్ యుద్ధం, భారత్ పాకిస్తాన్ మధ్య మే – జూలై 1999 లో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలోను, మరికొన్ని సరిహద్దుల వద్దనూ జరిగింది. మూడవ దఫా పరిపాలనా కాలంలో అనేక దేశీయ ఆర్థిక, మౌలిక సంస్కరణలను చేపట్టాడు. వాటిలో ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించాడు. నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెక్టు", "ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన" వాజపేయి అభిమాన ప్రాజెక్టులు చేపట్టాడు.2001 లో వాజపేయి ప్రభుత్వం, ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధి లక్ష్యంగా సర్వశిక్షా అభియాన్ అనే ప్రసిద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించింది.2005 డిసెంబర్ నెలలో వాజపేయి క్రియాశీల రాజకీయాలనుండి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించి, "ఇకనుండి లాల్ కృష్ణ అద్వానీ, ప్రమోద్ మహాజన్‌లు భారతీయ జనతా పార్టీకి రామలక్ష్మణుల వంటివారు" అని ప్రకటించాడు. భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో వాజపేయిని రాజకీయ భీష్మునిగా అభివర్ణించాడు. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆయన శత్రువులు కూడా విమర్శించరు. 'అజాత శత్రువు, సర్వప్రియుడు, సర్వమాన్య' లాంటి ఉపమానాలను ఆయన పేరుతో జోడిస్తారు. అనారోగ్య కారణాలతో అటల్ జీ 2018 ఆగష్టు 16న మృతి చెందారు. ఆటల్ జీ జన్మదినమైన డిసెంబర్ 25 ను భారత ప్రభుత్వం సుపరి పాలనా దినంగా ప్రకటించింది.

## తెలుగుతనానికి నిర్వచనం

# తుమ్మల సీతారామమూర్తి

అచ్చ తెలుగు మాటలతో అంద మైన పద్యాలు అల్లగలిగిన ఆధు నిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషాను రక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరు దాంకితుడు తుమ్మల సీతారామ మూర్తి. సౌమ్యశీలి, నిరాడం బరుడు, గాంధేయ వాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహా కవి.తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నార య్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. "మహాత్ముని ఆస్థానకవి" అని కట్టమంచి రామ లింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్ర గానము, ఉదయ గానము, పఠిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. 1930లో ఆయన ఆంధ్ర విశ్వ విద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠ శాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గి రాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యా యుడిగా పనిచేసారు. 1920 – 1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల 'ఆత్మార్పణము' అనే కావ్యాన్ని రచించారు. 1938 లో 'సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము' అని ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోసం తన 'రాష్ట్ర గానం' ద్వారా తెలుగు వారిని వెన్ను తట్టి లేపారు. తెలుగు వారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో 'పఠిగి పంట', 1950లో గాంధీజీ ఆత్మ కథకు పద్య అనువాదమైన 'ఆత్మకథ'ను రచించారు. 1953లో 'ఉదయగానం' గావించారు. 1955లో 'శబిల' అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన 'సంక్రాంతి తలపులు' ఈ సంపుటి లోనివే. 1957లో 'గీతాధర్మము' పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని 'తెలుగు నీతి' పేరుతో తెనిగించారు. 'సర్వోదయ' సిద్ధాంతాన్ని విశదీ కరిస్తూ 1960లో 'సర్వోదయ గానం' చేశారు. 1963లో తన అభిరు చులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ 'నేను' అనే కావ్యాన్ని,1964లో 'పైరపంట', 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ 'సమదర్శి' రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధ నాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయే వారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామమూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి 'అభినవ తిక్కన' అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, 'తెలుగు భాషకు సేవకుడను' అనే అర్థం వచ్చేలా 'తెనుగు లెంక' అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణంపోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య 'కళా తపస్వి'గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి. 1949 నిడుబ్రోలులో – గజారో హణము, గండ పెండేరము, కనకాభిషేకము, సువర్ణ కంకణము 960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారముబీ 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదా నముబీ 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానముబీ 1969లో ఆంధ్ర విశ్వ విద్యాల యము "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కారముబీ 1984 మద్రాసులో శ్రీ ఎల్. వి. రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డుబీ 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము "డాక్టర్ ఆఫ్ లెటర్స్" (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దే శించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏద్కెనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు.' అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు. 1990 మార్చి 21 న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామాలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవ్కై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.



# పోలీసుల విచారణకు హాజరైన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్





**హైదరాబాద్,డిసెంబర్ 24(సూర్యరేఖ)** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో విచారణకు రావాల్సిందిగా చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌కు సోమవారం సాయంత్రం నోటీసులు పంపారు.మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే.ఈ ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా..ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యం తర బెయిల్ ఇచ్చిన సంగతి తెలిసిందే..పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కి సలాట జరిగింది. సంధ్య థియేటర్‌లో బెనిఫిట్ షో ఏర్పాటు చేయగా,అల్లు అర్జున్ అభిమానులు పోటెత్తారు. ఈ క్రమంలోనే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది.ఈ ఘటనలో రేవతి అనే మహిళ చని పోగా..ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో మృత్యు వుతో పోరాడుతున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.అల్లు అర్జున్‌ను ఏ11గా పేర్కొన్నారు. అనంతరం ఇటీవలే అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ కూడా చేశారు.ఓ రాత్రి పాటు చంచల్ గూడ జైలులో ఉంచారు. అయితే తెలం గాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలై ఇంటికి చేరుకున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయడం..పోలీసులు చెప్పినా కూడా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లేందుకు ఇష్టపడలేదంటూ రేవంత్ రెడ్డి చెప్పడంతో హీట్ మరింత పెరిగింది.అయితే అదే రోజు సాయం త్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన అల్లు అర్జున్.. తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై దుమారం కొనసాగుతున్న వేళ..పోలీసులు సంధ్య థియేటర్ వద్ద ఏం జరిగిం దనే దానిపై వీడియోలు కూడా విడుదల చేశారు.ఈ క్రమంలోనే మంగళవారం విచారణకు రావాలంటూ అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు పంపారు. ఈ నేపథ్యంలో చిక్కడపల్లి పోలీసుస్టేషన్ లో పుష్పపై మూడు గంటలు పైగా ప్రశ్నల వర్షం కురిపించిన పోలీసులు.అల్లు అర్జున్ స్టేట్మెంట్ రికార్డ్ చేసిన పోలీసులు. కేసు విచారణలో వున్నప్పుడు ప్రెస్ మీట్ ఎందుకు పెట్టావు అంటూ అల్లు అర్జున్ ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.3 గంటల పైనే అల్లు అర్జున్ విచారణ జరిగింది.లాయర్ సమక్షంలో అల్లు అర్జున్ విచారణ చేపట్టారు.

## పుష్ప బౌన్సర్ ఆంటోనీ అరెస్ట్..



**హైదరాబాద్,డిసెంబర్ 24 (సూర్యరేఖ)** పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట కేసులో కీలక పరిణామం నెలకొంది. ఈ మేరకు అల్లు అర్జున్ వ్యక్తిగత సిబ్బంది,బౌన్సర్ ఆంటోనీని చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అసలు తొక్కిసలాటకు మూల కారణం అతడేనని వారు అనుమానిస్తున్నారు. కాగా,ఇప్పటికే ఈ కేసులో 11గా ఉన్న అల్లు అర్జున్ జైలుకు వెళ్లి మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చారు.ఇక,తాజాగా,సోమవారం చిక్కడపల్లి పోలీసుల నుంచి నోటీసులు అందుకున్న హీరో అల్లు అర్జున్ ఇవాళ విచారణకు హాజరైనాడు. అక్కడ సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో ఏసీపీ రమేష్ కుమార్,సీఐ రాజు ఆధ్వర్యంలో ఆయన అడ్వొకేట్ అశోక్ రెడ్డి,సమక్షంలో విచారణ కొనసాగింది.దాదాపు రెండున్నర గంటల పాటు విచారణ చేశారు.ఇప్పటికే ఎంక్వైరీ పూర్తి కావడంతో పోలీస్ స్టేషన్ లో పేపర్ వర్క్ ముగిసిన వెంటనే అల్లు అర్జున్ బయటకు వచ్చారు.


## రైతు సేవా సహకార సంఘం నూతన క్యాలెండరు ఆవిష్కరణ 2025

**టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య..**



**తుర్కయంజాల్,డిసెంబర్24(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం టెస్కాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య రైతు సేవ సహకార సంఘం 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ...రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘాల లక్ష్య అన్నారు. సహకార సంఘాల సేవలను రైతులు వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మా రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ లు సామ సంజీవరెడ్డి, కృష్ణా రెడ్డి,లక్ష్మమ్మ, కార్యదర్శి రాం దాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం..





**కొల్చారం,డిసెంబర్ 24 (సూర్యరేఖ)** ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతా యని అంకం అమూ ల్య రవితేజ దంప తులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫ లితాల నిస్తాయని పేర్కొన్నారు.మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవ ము అనంతరం 53 వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అంకం అమూల్య రవితేజ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్,రామకృష్ణగౌడ్,అశోక్ గౌడ్, లక్ష్మినారాయణగౌడ్, అంకం సత్తయ్య, సంజీవరావు సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలకు ఆకర్షితులై యువకులు బిజెపిలో చేరికలు

**బీజేపీని బలోపేతం చేయాలి**

**బిజెపి యువత నేత సానికె ప్రవీణ్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు బీజేపీలో చేరిక..**

**మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం..**



**శంకర్‌పల్లి,డిసెంబర్ 24(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బిజెపిలో చేరుతున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులకు చెందిన యువత సానికె ప్రవీణ్ ఆధ్వర్యంలో 50 మంది బిజెపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు.యువత నరేంద్ర మోడీ అద్భుతమైన పాలన చూసి యువత పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరేందుకు క్యూకడుతున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి,చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్,మంగలి రాము,మంగలి ప్రవీణ్, బొమ్మన్నగారి సత్యనారాయణ, కావలి మహేష్, అయ్యవారి ప్రవీణ్, చందిప్ప శేఖర్,సాయి ప్రసాద్, సతీష్,రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో శాజీలుద్దీన్



**రామాయంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ఎంపీడీవో శాజీలుద్దీన్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఏలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని తెలిపారు.సర్వేలో గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పూర్తి వివరాలు అయన అడిగి తెలుసుకొని నమోదు చేశారు.ఈ సర్వేలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఆన్ లైన్ లో పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని అయన తెలిపారు.అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా సర్వేను గడువులోగా పూర్తిచేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సర్వేకు మండల ప్రజలు పూర్తిస్థాయిలో అధికారులకు వివరాలు తెలిపి సహకరించాలని అయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ పద్మ,అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెరియార్ రామస్వామి 51వ వర్ధంతి వేడుకలు



**నిజాంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం పెరియార్ రామస్వామి వర్ధంతి సందర్భంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,ల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెరియార్ రామస్వామి 51వ వర్ధంతి జరుపుకోవడం గర్వంగా భావిస్తున్నామన్నారు.నీతి నిజాయితీ,సేవాభావం గల వ్యక్తిని బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహానుభావుడు అని,మనువాదాన్ని నాశనం చేయడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.ఆయన వర్ధంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గందె రాములు,కొమ్మాట స్వామి,తమ్మళి మురళి, కృష్ణారెడ్డి, బాబుమియా, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## టీఏసి సభ్యుడు బట్టు నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి



**తుర్కయంజాల్,డిసెంబర్24(సూర్యరేఖ)**కళ్ళమ్మ తల్లి ముద్దుబిడ్డ ప్రజా సేవకుడు భారతీయ జనతా పార్టీ నాయకుడు భట్టు నాగేశ్వరరావు సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం భారత టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ టీఏసి సభ్యులుగా నియమించడం పట్ల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాది రెడ్డి,మేడ్చల్ లోని నాగేశ్వర్ రావు నివాసంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాగేశ్వరరావ,వెంకన్న విఎన్ బ్రదర్స్ గా సుపరిచితులని వారి సేవలు అనన్యసామాన్యమని కొనియాడారు.మునుముందు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారన్నారు.టిఏసి సభ్యులు మాట్లాడు...ఎంతో అభిమానంతో వచ్చి ప్రశంశించిన పెద్దలు యాదిరెడ్డికి పందు నాయక్ కి.జయరాజ్ కి, వెంకన్నకి హృదయ పూర్వక అభినందనలు తెలియచేషారు.ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ రాగన్నగూడ ఆక్టివ్ సభ్యులు పందు నాయక్, జయరాజ్,తదితరులు పాల్గొన్నారు.


## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**రామాయంపేట,డిసెంబర్ 24(సూర్యరేఖ)**మెదక్ లో క్రిస్టమస్ పండగ చర్చి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేథడ్రల్ సిఎస్ఐ చర్చిని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు పిలుపునిచ్చారు.ఆయన మంగళవారం రామాయంపేటలో తన స్వగృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ క్రెథడ్రల్ చర్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అలాగే రామాయంపేటకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి రామాయంపేట అభివృద్ధికి వినతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చిని సందర్శించిన అనంతరం ఏడుపాయల శ్రీ వనదుర్గమాతను దర్శించుకుంటారని ఆయన తెలిపారు. అలాగే అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ప్రకటించే అవకాశం ఉందన్నారు. మెదక్ చర్చిని ఏడుపాయల అమ్మవారిని తొలి సారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించడం శుభ సూచకమన్నారు.ఈ పర్యటనను మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేల సంరక్షణతో అధిక దిగుబడులు





**రామాయంపేట,డిసెంబర్ 24(సూర్యరేఖ)** పంట దిగుబడిలో నేల సంరక్షణ నేల ఆరోగ్యంలో బయో చార్ పంట వ్యర్థాలను కాల్చకపోవడం వాటిని కలియ దున్నడం కీలక పాత్ర పోషిస్తుందని,ఈ అంశాలపై రైతు వేదిక రామాయంపేట నందు వీడియోకాన్ఫరెన్స్ విధానం ద్వారా వ్యవసాయ అధికారులకు రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారుల ఆధ్వర్యంలో సాంకేతిక పద్ధతిలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలు పంట వ్యర్థాలను నేలలో కలియ దున్నడం వల్ల జరిగేటువంటి లాభాల గూర్చి రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానం రాజేంద్రనగర్ శాస్త్రవేత్త శంకరయ్య రైతులకు వివరించడం జరిగింది.ముఖ్యంగా పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పంటకు మేలు చేసేటు వంటి సూక్ష్మజీవులు వానపాముల సంతతి అంతరించిపోతుందని దీని ద్వారా సేంద్రియకర్బన పదార్థం తగ్గి పంట దిగుబడులపై తీవ్ర దుష్ప్రభావాలు ఉన్నాయని, కావున రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా ప్రత్యామ్నాయంగా వీటిని నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన పదార్థాన్ని పెంచే అవకాశం ఉందని, సేంద్రియ కర్బాన పదార్థం పెరగడం ద్వారా పంటల దిగుబడి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.కావున రైతులు పంట వ్యర్థాలను నేలలో కలియదున్నాలని సూచించారు. చలికాలంలో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్న నేపథ్యంలో నేలలో పంట వ్యర్థాలను కలియదున్నినప్పుడు కుళ్ళిపోయే ప్రక్రియ అతి నెమ్మదిగా జరుగుతుందని,దీనికోసం సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులు ఎకరాకు 50 కేజీలు లేదా వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో రెండు కేజీల బెల్లం కలిపి వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని వారం పాటు మాగబెట్టి నేలలో కలిపి దున్ని నట్లయితే కుల్లింపజేసే ప్రక్రియను వేగవంతం చేయవచ్చని తెలిపారు.నేల సంరక్షణలో ఉపయోగపడే పదార్థం బయోచార్, బయోచార్ అనగా ఆక్సిజన్ లేకుండా లేదా తక్కువ ఆక్సిజన్ ఉపయోగించి పంట వ్యర్థాలను,కలపను బొగ్గుగా మార్చే ప్రక్రియనే బయో చార్ అంటారు. ఇది నేలకు అందించడం ద్వారా నేలలోని వ్యర్థ పదార్థాలను హానికారక రసాయనాలను తొలగించి వేసే అవకాశం ఉంది. బయోచారుకు జీవన ఎరువులను కలిపి వాడుకున్నట్లయితే నేల ఆరోగ్యం పెంపొందే అవకాశముంది. వాతావరణంలోని హానికారక వాయువులను ఇది పీల్చుకునే అవకాశం ఉంది. నేలలోని ఉదజని సూచికలు నీటి నిలుపుకునే శక్తిని పెంచుతుంది. పోషకాల సమతుల్యతను పెంచే అవకాశం ఉంది.ఇన్ని లాభాలు ఉన్నటువంటి బయోచార్ తయారీ వాటి ఉపయోగాలు గూర్చి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రముఖ శాస్త్రవేత్త నక్కసాయి భాస్కర్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణతో పాటుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, శ్రీనివాస్,సాయి కృష్ణ,సందీప్,ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

# ఏడుపాయాలకు ముఖ్యమంత్రి





**సీఎం రాకతో వనదుర్గ ఆలయ అభివృద్ధికి బాటలు పడేనా..**

**మెదక్ /పాపన్నపేట,డిసెంబర్ 24(సూర్యరేఖ)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు ఉంది.ఏటా మహా శివరాత్రికి నిర్వహించే జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది.ఇందుకోసం ప్రత్యేక నిధులు కూడా విడుదల చేస్తోంది.ఆదాయం రూ.7 కోట్లకు పైగా సమకూరుతోంది. రాష్ట్రవాసులతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తుంటారు.మౌలిక వసతులు సరిగా లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనదుర్గమ్మ దర్శనానికి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏడుపాయల ఆలయానికి రానున్నారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కారానికి, అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని,కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.దర్శనానికి వస్తున్న తొలి ముఖ్యమంత్రి,ముఖ్యమంత్రి హోదా కలిగిన వ్యక్తి అమ్మవారి దర్శనానికి రావడం ఆలయ చరిత్రలో ఇదే ప్రథమం.దీంతో జిల్లా వాసులతోపాటు, భక్తులంతా ఏడుపాయల వైపు చూస్తున్నారు.ఆలయం వద్ద సుమారు 45 వరకు సత్రాలున్నాయి. వీటి ద్వారా రూ.50 లక్షల ఆదాయం సమకూరుతోంది.వీటిలో ఎక్కువ శాతం దాతలే నిర్మించినవే..వీటికి రూ.400 నుంచి రూ.4వేల వరకు అద్దె తీసుకుంటున్నారు.వేల సంఖ్యలో వచ్చే భక్తులకు ఇవి సరిపోవడం లేదు.ఖాళీ స్థలాల్లో ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన టెంట్లను ఆశ్రయిస్తున్నారు.టెంట్లను ఒక రోజు వినియోగిస్తే రూ.1000 నుంచి రూ.2,500 వరకు అద్దె తీసుకుంటున్నారు.అంత ఇవ్వలేని వారు చెట్లను ఆశ్రయిస్తున్నారు.నదిపాయల్లో స్నానాలు చేసిన అనంతరం మహిళలు దుస్తులు మార్చుకునేందుకు సరైన వసతి లేదు.ఆలయ సమీపంలో చిన్న రేకుల గది ఉంది. జాతర, మాఘ అమావాస్య సమయాల్లో చెక్‌డ్యాం, వనదుర్గా ప్రాజెక్టు వద్ద ప్రత్యేక టెంట్లు వేస్తారు.గదులతో కూడిన భవనం నిర్మించాలి.భక్తులు అధిక శాతం చెక్‌డ్యాం, నదీపాయల వద్ద స్నానాలు చేస్తుంటారు. చెక్‌డ్యాంలో రాళ్ళు,నాచు అధికంగా ఉండడంతో ప్రమాదవశాత్తూ నీటమునిగి మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. స్నానఘట్టాలు ఏర్పాటు చేయాలి.ఆలయం చుట్టూ అటవీ ప్రాంతం ఉంది.నిజాం కాలంలో నిర్మించిన వనదుర్గా ప్రాజెక్టు నీటితో కళకళలాడుతోంది.పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉన్నా ఆ దిశగా అడుగులు పడడంలేదు. మంచినీటి ట్యాంకుల వద్ద కుళాయిలు, చేతి పంపుల వద్ద నిర్వహణ కొరవడి అపరిశుభ్రంగా ఉంటున్నాయి.ఆ నీటిని పాత్రలు,వంట సామగ్రి శుభ్రం చేసుకునేందుకు మాత్రమే వాడుతున్నారు. కొందరు మాత్రమే వాటిని తాగేందుకు వినియోగిస్తున్నారు.అధిక శాతం మంది రూ.30 నుంచి రూ.50 వరకు వెచ్చించి క్యాన్లు కొనుగోలు చేస్తున్నారు. ఆలయం వద్ద మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.ఆలయం వద్ద సుమారు 70 వరకు శౌచాలయాలున్నాయి.రెండు చోట్ల ప్రైవేటు సులబ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఆలయ సమీపంలో ఉన్న 20 శౌచాలయాలు నిరుపయోగంగా మారాయి. ఆరుబయట భోజనం చేశాక విస్తరాకులు, నీళ్లగ్లాసులు,ఇతర వ్యర్థాలను అక్కడే పారబోస్తున్నారు.వాటి పరిసరాల్లో చెత్తా,చెదారం పేరుకుపోతోంది.సత్రాల నుంచి మురుగు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు.దీంతో పరిసరాల్లోనే మురుగు నిలిచి దుర్వాసన వ్యాపిస్తోంది.భక్తులకు వసతులు లేక చెట్ల కింద, దుకాణాల ఎదుట,అటవీప్రాంతంలో కూర్చుని భోజనం చేస్తున్నారు. ఆలయం వద్ద పార్కింగ్ వ్యవస్థ లేదు. రాజగోపురం సమీపంలో,హరితా హోటల్ ఎదుట,ప్రధాన చౌరస్తా వద్ద ఉన్న స్థలాల్లో వాహనాలను నిలుపుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలి.

# బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

**అభివృద్ధి చూడలేకనే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు..**

**హరీష్ రావు కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు..**

**నిజాంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేయని అభివృద్ధి సంవత్సర కాలంలోనే అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమరసేనారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం నిజాంపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మెదక్ చర్చి100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.బీఆర్ఎస్ పార్టీ పదెండ్లు అధికారంలో ఉన్నప్పుడు మెదక్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు.మెదక్ వచ్చినటువంటి ప్రభుత్వ కార్యాలయాలు మెడికల్ కాలేజీలను సిద్దిపేటకు జిల్లాకు తరలించింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మెదక్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో ఎన్ని అభివృద్ధి పనులు చేశారో మీ అంతరాత్మకు తెలిసి ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే మెదక్ నియోజకవర్గానికి వైద్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మెడికల్ కాలేజీని మంజూరు చేసుకున్నామన్నారు అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొందిన మైనంపల్లి రోహిత్ రావు మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్దేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ 25 న ఏడుపాయల వనదుర్గ మాత ఆలయ సందర్శన, క్రిస్మస్ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించి నియోజకవర్గానికి అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలకు ఆహ్వానిస్తున్న ఘనత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకే దక్కుతుందన్నారు.10 సంవత్సరాల పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ..సంవత్సర కాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని,ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించడం సరికాదన్నారు.ఇకనైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు సహకరించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే తెలంగాణ ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,లింగంగౌడ్,రవీందర్ రెడ్డి, నాగ రాజు, భూమాగౌడ్, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇంటింటికి తిరుగుతూ పథకం కోసం అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. ఇండ్లు లేని వారు ఇంటికి వచ్చిన అధికారులకు పూర్తి వివరాలు తెలియజేయాలని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గీతాంజలి,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామచందర్ నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో నల్ల బెల్లం పట్టివేత..



**కామారెడ్డి,డిసెంబర్ 24(సూర్యరేఖ)** కామారెడ్డి రైల్వే స్టేషన్ లో మహారాష్ట్ర నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న దేవగిరి ఎక్స్ప్రెస్ లో అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లాన్ని ఎక్సైజ్, కామారెడ్డి రైల్వే పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు కామారెడ్డి రైల్వే స్టేషన్లో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో 100 కిలోల నల్ల బెల్లాన్ని గుర్తించారు.నల్లబెల్లాన్ని ఎవరు ఎక్కడికి తరలిస్తున్నారని విషయాలు ఇంకా తెలియ రాలేదు. ఈ దాడుల్లో కామారెడ్డి ఎక్సైజ్ సీఐ విజయకుమార్, ఎక్సైజ్ ఎస్సై విక్రం కుమార్ గౌడ్,రైల్వే ఎస్సై సుధాకర్ తో పాటు సిబ్బంది మైసరాజు సంతోష్ ఆంజనేయులు రఘు పాల్గొన్నారు.గత పది రోజుల క్రితం ఇదే దేవగిరి ఎక్స్ప్రెస్ లో నల్లబెల్లాన్ని పట్టుకున్న విషయం విధితమే..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు

**పార్టీ కండువా కప్పి నాయకులను ఆహ్వానించిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,డిసెంబర్ 24 (సూర్యరేఖ)** నాచారంకు చెందిన బీఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.నాచారం 6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల నమ్మకం,విశ్వాసం ప్రేమ ఎంతగానో పెరిగిందని స్పష్టం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లభిస్తుంద న్నారు. పార్టీలో చేరిన వారిలోగడ్డం శ్రీనివాస్,కె.శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్, వి.మల్లికార్జు న్,సి.రాజు,బి.లక్ష్మణ్, బిక్షపతి, నరసింహ, ఎం.డి.హాజీ, బి.శ్రీకాంత్, ప్రతాప్, రాజు, రఘుగౌడ్, ఎ.నాగరాజు, శ్రీకాంత్ గౌడ్,జి.జంగి, నవీన్ రావు,సునీల్ కుమార్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## గ్రేటర్ ఇన్ఫ్రా ఎండి సయ్యద్ ఇమామ్ కు సేవా పౌర సత్కారం..



**హైదరాబాద్,డిసెంబర్ 24(సూర్యరేఖ)** గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమాముకు సేవ పౌరసత్కారం దక్కింది.తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయనకు వివిధ రంగాలలో సేవలందించినందుకు గాను సేవా పౌర సత్కారాన్ని అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నరసయ్య,ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావుల చేతులమీదుగా సయ్యద్ ఇమామ్ కు ఈ సత్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ మాట్లాడుతూ...రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇమామును సత్కరించడం సంతోషంగా ఉందని అన్నారు.సన్మాన గ్రహీత సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ...ఈ సత్కారం తనపై మరింత బాధ్యతను పెట్టిందని,రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తన బాధ్యత అని అన్నారు. అసోసియేషన్ రియల్ ఎస్టేట్ రంగంలోని అన్ని సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి,కాకునూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అంగరంగ వైభవంగా మల్లన్న జాతర





**కామారెడ్డి,డిసెంబర్24(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో వెలసిన మల్లన్న జాతర అంగరంగ వైభవంగా జరిగింది.అశేష భక్తజన సందో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు.పురోహితులు శశికాంత్ పంతులు ఆధ్వర్యంలో అఖండ దీపారాధన చేసి గణపతి పూజ,గౌరీ పూజ నిర్వహించారు. మేడాలమ్మ గొల్ల కేతమ్మ మల్లికార్జున స్వామిల కళ్యాణాన్ని జరిపించారు. మంగళవారం భక్తులు స్వామి వారికి మొక్కలు చెల్లించుకుని ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు బోనాల ఊరేగింపు చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మల్లన్న గుడి చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగారం గ్రామ పెద్దలు నీలం వెంకటి, నీలం చిన్న రాజు,కాసర్ల స్వామి,ఉరుదొండ నరేష్, ఉరుదొండ రవి, నరేష్,కాసర్ల రాజలింగం పాల్గొన్నారు. బుధవారం చక్కర తీర్థం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకోవాలని వారు కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రియల్ ఎస్టేట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తా

**అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం..**




**హైదరాబాద్,డిసెంబర్ 24(సూర్యరేఖ)** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు.తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ. సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని,ఆ దిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు.రియల్ ఎస్టేట్ సజీవంగా ఉండాలి అంటే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా హౌసింగ్ బోర్డు ద్వారా నూతన కాలనీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అన్ని రకాల రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సంస్థలు సభ్యులుగా చేరాలని సూచించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్ను బరోపేతం చేద్దామని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం నరసయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వము రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పేద అసోసియేట్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎండి సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరపున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దిరాజు, శ్రీధర్, కార్యదర్శులు లక్ష్మణరావు,బొమ్మ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రహీముద్దీన్ రవీందర్ గౌడ్, రియాజ్,కాటేపల్లి జనార్ధన్,సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి, సుజాత,వనజ,రాజిరెడ్డి,సంతోష్,కరుణాకర్,పేరం వెంకటేశ్వర యాదవ్, తివారి,వెంకటేష్ గౌడ్,జైపాల్ రెడ్డి, కాకునూరు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలోని వాగుల నీటిని సేవిస్తే వ్యాధులు నయమవుతాయి





## ఆయుర్వేద వైద్యశాల తరహాలో బ్లాక్ బెర్రీ ఏర్పాటు. సీతక్క.

**హైదరాబాద్,డిసెంబర్24(సూర్యరేఖ)**వైద్యశాలను ఏర్పాటు చేసిన తరహాలోనే పస్రా-తాడ్వాయి గ్రామాల మధ్యగల దట్టమైన అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీ ఏర్పాటు చేయడం జరిగిందని,అటవీ ప్రాంతాలలోని వాగులు వంకల ద్వారా ప్రవహిస్తున్న నీటిని సేవిస్తే పలు రకాల వ్యాధులు నయమయ్యే అవకాశం ఉందని రాష్ట్ర పంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం కన్నాయిగూడెం,ఏటూరు నాగారం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మంత్రి ఏటూరు నాగారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ క్రూషల్ నిధుల ద్వారా అటవీ శాఖ ఏర్పాటు చేసిన బ్లాక్ బెర్రీ ఎంతో ముచ్చటగా ఉందని, పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకునే అవకాశం ఉందని అన్నారు.దట్టమైన అటవీ ప్రాంతంలోని పలు రకాల వనమూలికలను తాకుతూ ప్రవహిస్తున్న నీటిని సేవించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని,వ్యాధులను నయం చేయడమే కాక ఆయుష్షును పెంచుతుందని అభిప్రాయపడ్డారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని,దేశ విదేశీయుల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. జిల్లా కేంద్రానికి ప్రవేశిస్తున్న సమయంలోనే గట్టమ్మ తల్లి ఉండడం,అక్కడి నుండి కొంత దూరం రాగానే యునెస్కో గుర్తింపు పొందిన 800 సంవత్సరాల నాటి రామప్ప ఆలయం సరస్సు పర్యాటకులను కనువిందు చేస్తున్నదని అన్నారు.రామప్పలో 70 కోట్ల రూపాయలతో కాటేజీలో ఏర్పాటుతో పాటు ఐలాండ్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని,అక్కడి నుండి కొంత దూరం రాగానే లక్నవరం సరస్సు, సరస్సులో ఉయ్యాల వంతెలతో పాటు మూడవ ఐలాండ్ ను సైతం ఇటీవలనే ప్రారంభించుకున్నామని వివరించారు. తాడువాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతర,మల్లురు లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, గోదావరిపై అతిపెద్ద వంతెన,దానికి సమీపంలోనే బోగత జలపాతం లాంటి పర్యాటక ప్రాంతాలతో పాటు దైవభక్తి కలిగిన ఆలయాలు,దట్టమైన అడవి ప్రాంతాలు ఉన్నాయని అన్నారు.రానున్న రోజులలో ఏజెన్సీ గ్రామాల్లో ట్రైబల్ హట్స్ ను ఏర్పాటు చేయబోతున్నామని,జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై పాత్రికేయులు విస్తృతంగా ప్రచారం చేయాలని సీతక్క కోరారు.

## కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 160 మందికి (రూ.1 కోటి 60 లక్షల )కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలని ఆయన కోరారు.నాచారం డివిజన్ లో 18 మంది,మల్లాపూర్ డివిజన్లో 26 మంది,మీర్పేట్ డివిజన్లో 10 మంది,ఉప్పల్ డివిజన్లో 41 మంది,చిలుకానగర్ డివిజన్ లో 16 మంది, హబ్సిగూడ డివిజన్లో 5 మంది,రామంతపూర్ డివిజన్లో 44 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా మంగళవారం పంపిణీ చేశారు. ఉప్పల్ ఎమ్మార్వో టి.వాణిరెడ్డి అధ్యక్షులు జరిగిన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,శాంతి సాయి జెన్ శేఖర్,ప్రభుదాస్,రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారికి 63 తులాల వెండి కిరటాన్ని చేయించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అమ్మవారికి అలంకరణ**



**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** నాచారంలోని పోలేరమ్మ దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించిన అమ్మ వారి విగ్రహానికి సుమారు 63 తులాల వెండి కిరీటాన్ని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దంపతులు చేయించారు.అనంతరం కిరీటానికి బంగారు పూత వేయించడం జరిగింది.ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతులమీదుగా మంగళవారం శ్రీ మహంకాళి సహిత మహకాలేశ్వర స్వామి దేవాలయ ప్రధాన పూజారి వేదాంతం నరసింహ మూర్తి పెద్ద పంతులు,పోలేరమ్మ దేవాలయం పంతులు పవన్ కుమార్ శర్మ వేదమంత్రాలతో కిరీటాన్ని అమ్మ వారికి అలంకరించారు.ఈ కార్యక్రమంలో విఠల్ యాదవ్,భూపాల్ రెడ్డి,కట్ట బుచ్చన్నగౌడ్, దాసరికర్ణ,గద్ద యుగంధర్,యాదగిరి, సువర్ణ సుగుణాకర్ రావ్,లడ్డు, శివ, నరసింహ, గణేష్, ఈశ్వర్,కెప్టెన్ అనిల్,నర్సింగ్ రావు,ఆలయ చైర్మన్ ప్రసాద్,నువ్వుల శివరాం ప్రసాద్,అధ్యక్షులు గౌడెల్లి సావిత్రి ఈశ్వర్,నిర్మలా రెడ్డి,శ్రీనివాస్ ఆలయ ఇంచార్జ్ రాఘవేంద్ర,తదిరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్.



**కామారెడ్డి,డిసెంబర్ 24(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుక పండుగలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు.క్రైస్తవ సోదరులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.క్రైస్తవ సోదరులకు సమాచారానికి ఒక్కసారి వచ్చే పెద్ద పండుగ అని ఎమ్మెల్యే కొనియాడారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.త్వరలోనే నిరుపేదలకు ఇండ్లు అందించే కార్యక్రమం కొనసాగుతుందని ఆయన అన్నారు. అర్హులైన పేదలకు పట్టాలు పొందే రోజులు ముందున్నాయని ఎమ్మెల్యే అన్నారు.కామారెడ్డి నుండి ఎల్లారెడ్డి వరకు ప్రధాన రహదారి పనులను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రిని కోరగా రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.వైద్యం ఖర్చులకోసం సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు నేరుగా ఇంటికి వెళ్లి అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా,డిఎస్పి శ్రీనివాసులు,తోపాటు ఎల్లారెడ్డి మండలంలోని వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ..






**సీసీ కెమెరాల ప్రాముఖ్యతను గుర్తించాలి..**
**ఒక్క నిఘా నేత్రం (సీసీ కెమెరా) వందమంది పోలీసులతో సమానం..**
**నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం..**
**భవానికాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 24** ఒక్క నిఘా నేత్రం (సీసీ కెమెరా) వందమంది పోలీసులతో సమానమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం భవాని కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవాని కాలనీలో రూ. 3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 33 సీసీ కెమెరాలను మంగళవారం రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.కాలనీ ప్రజలు సంఘటితమై, స్వచ్ఛందంగా నిధులను సమకూర్చుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. దొంగతనాలు చైన్‌స్నాచింగ్,ఇతర నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని తెలిపారు. కెమెరాలు అలుపెరగ కుండాకాపలా ఉంటాయని, వాటి ఏర్పాటును ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎమ్మెల్యే అన్నారు. నిందితులను గుర్తించడంలో పోలీసుశాఖ కు సీసీ కెమెరా దృశ్యాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కాలనీలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కాలనీలోకి ఎవరుస్తున్నారు. ఎవరు వెళ్తున్నారనే విషయాలు స్పష్టంగా తెలుసుకోవచ్చని తెలిపారు. దొంగతనాలు, నేరస్తుల కదలికలు తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం తో కాలనీలో ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పోలీసు శాఖకు తోడు కాలనీ సంక్షేమ సంఘాలు సైతం సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యాలయాలు, వీధులలో కాకుండా ప్రతి ఇంట్లోనూ వ్యక్తిగతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ – డీసీపీ చింతమనేని శ్రీనివాస్

కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో నేరాలను నియంత్రించవచ్చని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు.ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.ప్రస్తుత సమాజంలో దొంగతనాలు,దాడులు పెరిగిపోతున్నాయని.. నియంత్రించడంతో పాటు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని తెలిపారు.స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భవానికాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన భవాని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.అన్ని బస్తీలు, కాలనీ ప్రజలు,ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రాంతాల్లో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందన్నారు. దొంగతనం జరిగినా పరిస్థితిలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పెట్టుకోవచ్చని చెప్పారు.టీ ఫైబర్ ద్వారా కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు,అన్ని ప్రాంతాలలోని సీసీ కెమెరాలను పోలీస్ స్టేషనులకు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, పోలీసు ఉన్నతాధికారులు,భవానికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్, అసోసియేట్ అధ్యక్షుడు ఏ.చంద్రకాంత్ రావు, ఉపాధ్యక్షుడు ఎస్.వి.సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏ.కృష్ణ యాదవ్, సంయుక్త కార్యదర్శి జి. శ్రీనివాస్ యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఎం.భాష, పబ్లిసిటీ సెక్రెటరీ బి.నరోత్తంరెడ్డి, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ సెక్రెటరీ రూపేష్ శుక్ల, కోశాధికారి మమ్మద్ ఇజజ్, కాలనీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి




**కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్24** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కించపరిచేలా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడడం అభ్యంతరకరంగా ఉందని డిసిసి,రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని కొంగర పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశ ప్రజలకు రాజ్యాంగంతో దిక్సూచిని ఏర్పాటు చేసి బడుగు,బలహీన వర్గాల పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ పైన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు సరైన విధంగా లేవని అన్నారు.ఓ బాధ్యత కలిగిన పదవిలో ఉండి అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు.దళిత వర్గాల మనోభావాలను కించపరిచేలా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించడమే కాకుండా బిజెపి పార్టీ నుంచి ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లి కలెక్టర్ కు మెమోరండం అందించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్,కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి కొండ్రు పుష్పలీల,చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రామ్ రెడ్డి,జ్ఞానేశ్వర్ ముదిరాజ్,జైపాల్,మాజీ జడ్పి చైర్మన్ తీగల అనిత రెడ్డి,ఎల్ బినగర్ పార్టీ నాయకులు రామ్మోహన్



గౌడ్,మార్కెట్ కమిటీ అధ్యక్షులు చిలుక మధుసూదన్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశివుడు, ఇబ్రహీం పట్నం అధ్యక్షుడు సికిందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిసిసి నాయకులు, పార్టీ జిల్లా ఫ్లోర్ నాయకులు జంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు,మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు,జిల్లా పార్టీ నాయకులు,మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెదక్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రాక



**శివంపేట్,డిసెంబర్24(సూర్య రేఖ)** మెదక్ జిల్లా పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు.శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు,ఎన్ఎస్‌యూఐ నాయకులను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ..బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి మెదక్ జిల్లాకు రానున్నారని తెలిపారు.ఈ మేరకు నాయకులు,కార్యకర్తలు ఉదయం 9 గంటల వరకు నర్సాపూర్ ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయానికి రావాలని కోరారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం..

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బస్తీల పర్యటనలో తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబర్24** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మైలార్ దేవులపల్లి డివిజన్ పద్మశాలిపురం, న్యూదుర్గా నగర్,బాబుల్ రెడ్డినగర్ బస్తీలలో ఆయన జలమండలి,మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు.ప్రధానంగా నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను,నూతన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు.నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.అనంతరం దుర్గానగర్ లోని నాలాపై స్లాబ్ పనుల కోసం ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడారు.బాబుల్ రెడ్డినగర్ లో రెయిన్ వాటర్ డ్రైనేజీ లైన్ అవసరం ఉన్న చోట పొడిగించాలని,అంతేకాకుండా సిసి రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎంటమాలజీ,శానిటేషన్ సిబ్బంది సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను చేరువ చేసేందుకు ప్రత్యేకంగా పనిచేస్తున్నామని అన్నారు.మంచినీరు, రోడ్లు,వీధి దీపాలు,డ్రైనేజీ,పారిశుధ్యం వంటి పనులతో పాటు ఇతర పర్యావరణ పార్కుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని సూచించారు.ఈ మేరకు అధికారులను స్థానిక ప్రజలను సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతను కల్పిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ భాను,జలమండలి మేనేజర్ ఖాదర్,వర్క్ ఇన్స్పెక్టర్ లోక్నాథ్,జాషువా, ప్రకాష్,స్థానిక నాయకులు కృష్ణ,ఎల్వీ రెడ్డి,జంగారెడ్డి,వెంకటరమణ గుప్తా,మన్మోహన్ రెడ్డి,తలారి చిన్న,శ్రీకాంత్ రెడ్డి,పాండు యాదవ్,కృష్ణ యాదవ్,రమేష్ రెడ్డి,శంకర్,గోపాల్ నాయక్,మధుసూదన్, శేఖర్,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బూత్ స్థాయిలో బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరు శ్రమించాలి..

## నారగూడెం మల్లారెడ్డి పిలుపు



**రాజేంద్రనగర్,డిసెంబర్24** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు.అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ బూతు నెంబర్ 201 బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.బూత్ అధ్యక్షులుగా పొట్ట అనిల్ కుమార్ నియమితులు అయ్యారు.ఈ సందర్భంగా నారగూడెం మల్లారెడ్డిని అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు,కార్యకర్త శ్రమించాలని అన్నారు.బూతు స్థాయిలో అన్ని వర్గాల ప్రజలను మమేకం చేసుకుంటూ వారికి బిజెపి గురించి వివరించి బలోపేతానికి శ్రమించాలని సూచించారు.ఈ కమిటీ కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్,లాబర్తి ప్రముఖ్ ఎర్ర రమేష్ బాబు,మనకి బాత్ ప్రముఖ్ శ్రీనివాస్,వాట్సప్ గ్రూప్ ప్రముఖ్ భాగ్య,బిఎల్ఎ ఎర్ర హరినాథ్,కార్యవర్గ సభ్యులు ప్రభాకర్,అరుణ్,మహేందర్,పవన్,పద్మ,సుధాలు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాబాద విజయకుమార్,ప్రధాన కార్యదర్శి రావుల జగన్,డివిజన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పొట్ట గాయత్రి,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన

**బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డి**

**జిల్లాకు విచ్చేస్తున్న ప్రముఖుల పర్యటనకు,క్రిస్మస్ వేడుకలకు వెయ్యి మందితో పటిష్టమైన బందోబస్తు విధులు**

**క్రిస్మస్ వేడుకలపై కమాండ్ కంట్రోల్,సీసీ కెమెరాల ద్వారా నిఘా**

**సమాచారం కోసం ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్**

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,డిసెంబర్24(సూర్య రేఖ)** క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో ప్రముఖులు మెదక్ జిల్లాకు రానున్న నేపథ్యంలో బందోబస్తును ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.బుధవారం మెదక్ జిల్లా ఏడుపాయల,ప్రపంచ ప్రసిద్ధి సిఎస్ఐ చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారని వివరించారు.ఈ మేరకు తీసుకోవాల్సిన పటిష్ట బందోబస్తు చర్యలపై పోలీస్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బుదవారం మెదక్ జిల్లా ఏడుపాయల,ప్రపంచ ప్రసిద్ధి సిఎస్ఐ చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలలో సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నీ జాగ్రత్త చర్యలు తీసుకున్నామని అదేవిదంగా వాహనాల పార్కింగ్ గురించి,ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మొదటగా సీఎం ఏడుపాయల వనదుర్గా భవానీ అమ్మవారిని దర్శించుకుని అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు.అక్కడి నుండి ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన క్రైస్తవ దేవాలయానికి విచ్చేసి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని వివరించారు.అక్కడి నుంచి జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయానికి వచ్చి అక్కడి నుండి హైదరాబాద్ కి వెళ్లనున్న నేపద్యంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని సెక్టార్ లుగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఈ బందోబస్త్ ను కమాండ్ కంట్రోల్ సిసి కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు.జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపారు.తమ వెంట తీసుకోని వచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని,అపరిచితులను నమ్మి తమ యొక్క వస్తువులను ఇవ్వరాదని అన్నారు.జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీసు కంట్రోల్ రూమ్ లో వారి వివరాలు తెలిపాలని, అనుమానితంగా వుండే వస్తువులు,వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలిస్ కంట్రోల్ రూమ్ లో తెలపాలని అన్నారు.జాతరలో భద్రతలో భాగంగా బిడి టీం,డాగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని,భద్రతలో విషయంలో ఎలాంటి రాజీ పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని,భద్రత విషయంలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, సామాజిక దూరం పాటించాలని,జిల్లా ప్రజలకు ఎస్పీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా, నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్, రామగుండం,జగిత్యాల,రాజన్న సిరిసిల్ల,నిర్మల్ జిల్లాల్లో సిబ్బంది ఉన్నారు.

## బీజేఎంసీ ఏడవ డివిజన్లో సమస్యల పరిష్కారమే ధ్యేయం..

**కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 24** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఏడవ డివిజన్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన కర్తవ్యం అని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను చేరువ చేసేందుకు ఎంత దూరమైన వెళ్తానని అన్నారు.డివిజన్ పీ అండ్ టీ కాలనీ 60 ఫీట్ల రోడ్లో వీధిలైట్లను కార్పొరేటర్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానని అన్నారు.ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని,పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నవీన్,రాజు,అఫ్జల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## సిపిఎం మహాసభను విజయవంతం చేయండి



**శివంపేట్,డిసెంబర్24(సూర్య రేఖ)** శివంపేట్ మండలంలోని దొంతి గ్రామంలో సిపిఎం రాష్ట్ర మహాసభలను నేపథ్యంలో నాయకులు ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. రాష్ట్ర మహాసభలు మొదటిసారి సంగారెడ్డిలో జరుగుతున్నాయని నాయకులు మహేందర్ రెడ్డి తెలిపారు.జనవరి 25 నుంచి 28 వరకు ఉంటాయని జాతీయ నాయకులు,కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిలు హాజరవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు.బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హజరై సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహాపడి పూజ..

**దర్శించుకున్న శ్రీనివాస సేవా సమితి ఛైర్మన్ పెంద్యాల సాయి మాలిక్**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 24** యల్లారెడ్డిగూడలో గొంటి శ్రీను పైల్వాన్ గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం 24వ మహాపడి పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస సేవా సమితి ఛైర్మన్ పెంద్యాల సాయి మాలిక్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.పెంద్యాల సాయి మాలిక్ మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందానన్నారు. అయ్యప్ప స్వామి కటాక్షం,గురు స్వాముల ఆశీర్వాదంతో ముందుకెళ్తామన్నారు.అనంతరం అయ్యప్ప గురుస్వాములతో కలిసి శ్రీనివాస సేవా సమితి ఛైర్మన్ పెంద్యాల సాయి మాలిక్ అన్న ప్రసాదం స్వీకరించారు. మహాపడి పూజలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గోనెసంచిలో మృతదేహం.. మైలార్దేవ్పల్లిలో కలకలం.!



**రాజేంద్రనగర్,డిసెంబర్ 24** నగర శివారు మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గోనెసంచిలో మృతదేహం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే. మంగళవారం ఉదయం మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గానగర్ వద్ద జిహెచ్ఎంసి కార్మికులు రోడ్లను శుభ్రం చేస్తుండగా రోడ్డు పక్కనే సంచిలో నుండి దుర్వాసన రావడంతో దాన్ని చూడగా అందులో మృతదేహం ఉన్నట్లు గుర్తించి వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అందులో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు గుర్తించి డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో ఆధారాలు సేకరించారు.గోనెసంచిలో ఉన్న మృతదేహం 30 సంవత్సరాల వయసు ఉన్న గుర్తు తెలియని యువకునిగా పోలీసులు గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నారు.ఎక్కడో హత్య చేసి ఆ మృతదేహాన్ని గోనె సంచిలో పెట్టి ఇక్కడ వదిలేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.స్థానికంగా ఉన్న సీసీ టీవీ విజువల్స్ పరిశీలిస్తున్నారు.హత్యకు గల కారణాలు ఏంటి అనే కోణంలో వారు విచారణ చేపడుతున్నారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఖాళీ

**కామారెడ్డి,డిసెంబర్24(సూర్య రేఖ)** ఎల్లారెడ్డి నియోజక వర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నాయకులు మంగళవారం ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.దీంతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మొత్తం ఖాళీ అయింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తాడువాయి మాజీ జెడ్పిటిసి సుంకర గంగాధర్, నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ మాజీ సర్పంచ్ నర్సాగౌడ్,కే మల్లయ్య,కే శ్రీనివాస్ గౌడ్,కె.బాబు చినూరు,మాజీ ఏఎంసి డైరెక్టర్ నారాగౌడ్,ఆంజనేయులు గౌడ్, నిఖిల్, ధనుష్, వెంకటేష్,లింగంపల్లి మాజీ సర్పంచ్ కిష్టయ్య,ఆత్మకూరు గ్రామ నాయకులు అంతయ్య,తండా పిఏసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్,తుల్జా నాయక్, రామ



చంద్ర బాబు, నాయకులు కృష్ణయ్య,శివాజీ,కాంతం దుర్గయ్య,మోహన్, రాజుతో పాటు 200 మంది నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

## యువతకు క్రీడలు ఎంతో ఉల్లాసాన్నిస్తాయి





**- యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు**

**కొల్చారం,డిసెంబర్24(సూర్య రేఖ)** క్రీడలు శారీరక దారుడ్యానికి,మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని దోహదం చేస్తాయని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు సంతోష్ రావు అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలో సోమవారం నిర్వహించిన సీజన్ వన్ వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు.ప్రస్తుతం గ్రామాలలో యువత సెల్ ఫోన్ వ్యసనానికి అలవాటు పడి సోమరిపోతులుగా తయారవుతున్నారని,ప్రతిరోజు క్రీడలు ఆడటం వల్ల యువత దురు వ్యసనాల భారీన పడకుండా ఉంటారన్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వేణు టీంకు పదివేల నగదుతో పాటు మెమొంటోలు అందజేశారు.రన్నర్ టీంకు రూ.5 వేల నగదు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు సంతోష్,యువజన విభాగం జిల్లా నాయకులు రవితేజరెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ రవీందర్,మాజీ సర్పంచులు యాదయ్య,యాద గౌడ్,నెల్లి కిష్టయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు సిద్ధిరాములు,ఏడుపాయల ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్,బైకరి శ్రీకాంత్, అవినాష్ గౌడ్,సురేష్ గౌడ్,నాయకులు రాజేష్,కొల్చారం మండలం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 న సినీ నటుడు డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ :** డిసెంబర్ ప్రముఖ సినీ నటుడు పద్మభూషణ్ కళావాచస్పతి డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి సందర్భంగా శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 31 మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడ పల్లి త్యాగరాయ గణ సభ లో కవి సమ్మేళనం కొంగరి జగ్గయ్య స్మారక ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు మానస సంస్థ అధ్యక్షులు జి రామచంద్ర రావు, సంస్థ కార్యదర్శి రఘు శ్రీ లు తెలిపారు. ఈసందర్భంగా తిరుపతి వెంకట కవులు రచించిన శ్రీకృష్ణరాయబారం లోని పడక శీను ప్రదర్శన ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత విద్యావేత్త టీవీ స్వామి, సభాధ్యక్షులుగా సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, విశిష్ట అతిథిగా త్యాగరాయగానసభ అధ్యక్షులు కళావీఎస్ జనార్ధన మూర్తి పాల్గొంటున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా జి కిషోర్ కుమార్, జి శ్రీనివాసు, సురేంద్ర రాజులకు కళాకారులకు పురస్కారాలను అందజేయనున్నట్లు మానస సంస్థ కార్యదర్శి రఘు శ్రీ మానస అధ్యక్షులు జి రామచంద్ర రావు తెలిపారు

## ఎనుముల రాకతో ఏర్పాట్లు ముమ్మరం

**- ఏడుపాయాలలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**కొల్చారం,డిసెంబర్24(సూర్య రేఖ)** సీఎం రేవంత్ రెడ్డి రాకతో జిల్లా అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు.హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు.ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటల వరకు మెదక్ పర్యటన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కోసం పోరాడుతా

**ఎమ్మెల్సీ అభ్యర్థి హరికృష్ణ**




**కామారెడ్డి,డిసెంబర్24(సూర్య రేఖ)** శాసన మండలిలో నిరుద్యోగుల గొంతుకనవుతానని స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు.కామారెడ్డి జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు.కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ కామారెడ్డి జిల్లాలో పర్యటించారు.పర్యటనలో భాగంగా వాకర్స్ను, పాఠశాలలను,జూనియర్ కాలేజీలను,డిగ్రీ కాలేజీలను,బార్ అసోసియేషన్ ప్రతినిధులను, లైబ్రరీలను సందర్శించారు.వందలాది పట్టా భద్రులను కలవడం జరిగిందని ప్రసన్న హరికృష్ణ తెలిపారు.ఉద్యోగుల నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను విడుదల చేయడంలో తను కృషి చేశానని హరి కృష్ణ తెలిపారు.ఉద్యోగులు,నిరుద్యోగులు ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 18 ఏళ్ల సర్వీస్ను వదులుకొని ఎమ్మెల్సీగా ముందుకు వస్తున్నానని ఆయన అన్నారు.మార్చిలో జరగబోయే శాసనమండలి ఎన్నికల్లో మొదటి ప్రధాన ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఆయన కోరారు.ఈ పర్యటన కార్యక్రమంలో ప్రసన్న హరికృష్ణతో పాటు రమేష్,విట్టల్ యాదవ్,పరమేష్,ప్రవీణ్,శ్రీనివాస్,సుదర్శన్ తోపాటు ప్రసన్న హరికృష్ణ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ప్రతీ పకోడిగాడు సమాజ సేవకుడే.. స్టన్నింగ్‌గా కిచ్చా సుదీప్ మాక్స్ ట్రైలర్

ఈగ ఫేం, కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం మాక్స్ విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. మా పొలిటికల్ కెరీర్‌కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సార్ మా అమ్మాయి కనబడటం లేదండి.. ఒక్కతే కూతురు సార్ అని ఓ తల్లి వేడుకుంటోంది. ఈ ఒక్క రోజు రాత్రే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతాం. సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ పకోడిగాడు సమాజసేవకుడే.. మొత్తం క్లీన్ చేద్దాం.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇప్పటికే లాంచ్ చేసిన మాక్స్ గ్లింప్స్‌లో.. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.




# పాపులర్ నేమ్‌తో.. ఈ సారి హిట్ పక్కా అంటున్న ఆది సాయికుమార్ శంబాల లుక్

హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకరు ఆదిసాయికుమార్ చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఆది ఈ సారి మాత్రం పక్కా ప్లాన్‌తో వస్తున్నాడని తాజా సినిమా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆది నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ శంబాల డిసెంబర్ 23న ఆది సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శంబాల ఫస్ట్ లుక్ లాంచ్ చేశారని తెలిసిందే. మంటల మధ్యలో నుంచి సైకిల్‌పై వస్తున్న ఆది లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

%ఏ యాడ్ ఇన్ఫినిటీ ఫేం యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో అర్చనా అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్, అన్నభీమోజు, మహీధర్ రెడ్డి భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇదివరకెన్నడూ టచ్ చేయనట్వంటి పాయింట్, స్టోరీతో ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ రాబోతుంది. ఈ చిత్రంలో ఆది జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నాడు. హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో.. విజువల్ ఫీస్ట్‌లా సినిమా ఉండబోతుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ మూవీకి శ్రీమ్ మద్దూరి సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీలో శంబాల ప్రపంచం ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. ఇప్పుడితే పేరుతో సినిమా చేస్తూ సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు ఆది సాయికుమార్.



# సయీా మంజ్రేకర్ బర్త్ డే స్పెషల్.. హైప్ పెంచేస్తున్న నిఖిల్ ది ఇండియా హౌస్ లుక్

టాలీవుడ్ నిఖిల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి 'ది ఇండియా హౌస్' స్టార్ హీరో రాంచరణ్ సమర్పిస్తున్నఈ సినిమాకు రామ్‌వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. సయీా మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చాలా రోజుల తర్వాత మేకర్స్ ఫస్ట్ లుక్ రూపంలో ఆసక్తికర అప్‌డేట్ అందించారు. సయీా మంజ్రేకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ నుంచి ఆమె పాత్రను పరిచయం చేశారు. సయీా మంజ్రేకర్ ఇందులో సతి పాత్రలో నటిస్తుండగా.. నీలం రంగు చీరలో తెలుగుదనం ఉట్టిపడేలా కనిపిస్తోంది. 1905 బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో లవ్, రెవల్యూషనరీ ఎలిమెంట్స్‌తో సాగే కథాంశంతో ఈ చిత్రం రాబోతుంది. ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని వీ మెగా పిక్చర్స్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై విక్రమ్ రెడ్డి, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మయాంక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ కర్ణాటకలోని హంపి విరూపాక్ష దేవాలయంలో పూజా కార్యక్రమాలతో మొదలు కాగా.. ఈ వీడియో ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది. భారతీయ కథను గ్లోబల్ ఆడియెన్స్‌కు అందిస్తుండటం ఎక్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమా ప్రపంచంలో ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుందంటూ రాంచరణ్ ఇప్పటికే ట్వీట్ చేసి సినిమాపై అంచనాలు పెంచేశాడని తెలిసిందే.

# క్లాసిక్ క్రిమినల్ కమ్ బ్యాక్.. దృశ్యం 3పై మోహన్ లాల్ క్లారిటీ

సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో మలయాళంలో తెరకెక్కిన క్రైం థ్రిల్లర్ జోనర్ ప్రాజెక్ట్ దృశ్యం మోహన్ లాల్ మీనా కాంబోలో వచ్చిన ఈ ఫ్రాంఛైజీలో దృశ్యం 2 కూడా వచ్చిన విషయం తెలిసిందే. ఇక మూడో పార్టు కూడా రాబోతుందంటూ ఇప్పటికే నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా త్రీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చేశాడు మోహన్ లాల్. తాము ఇప్పుడిక దృశ్యం 3తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నామని ఓ చిట్‌చాట్‌లో స్వయంగా చెప్పేశాడు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. మేము దృశ్యం 2ను ప్లాన్ చేస్తున్నప్పుడు ఆరేళ్ల తర్వాత కోవిడ్ వచ్చింది. కానీ దృశ్యం 2 మాలీవుడ్‌కు కలిసొచ్చింది. ప్రపంచ నలువైపుల నుండి ఈ సినిమాలను చూశారు. రీసెంట్‌గా గుజరాత్‌లో షూటింగ్‌లో ఉన్నప్పుడు దృశ్యం చూసి అక్కడి వాళ్లు నన్ను గుర్తించారు. దృశ్యం 2 తర్వాత ఇతర భాషల ప్రేక్షకులు మలయాళ చిత్రాలను ఎక్కువగా చూడటం మొదలుపెట్టారు. ఈ ఫ్రాంఛైజీ మలయాళ సినిమాకు పాన్ ఇండియా స్థాయిని తీసుకొచ్చింది. మేమిక దృశ్యం 3కి ప్లాన్ చేస్తున్నామంటూ క్లారిటీ ఇవ్వడంతో అభిమానులు, మూవీ లవర్స్ ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో పనోరమ స్టూడియోస్, గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్ అండ్ జోట్ ఫిలిమ్స్ బ్యానర్లు దృశ్యం ఫ్రాంఛైజీ హాలీవుడ్ రీమేక్ రైట్స్ దక్కించుకున్నాయని తెలిసిందే. దృశ్యం 1, 2 నిర్మాతల (ఆశీర్వాద్ సినిమాస్) నుంచి అంతర్జాతీయ రీమేక్ రైట్స్‌ను పనోరమ స్టూడియోస్ దక్కించుకుంది. అంతేకాదు దృశ్యం సిరీస్ దక్షిణ కొరియాతోపాటు స్పానిష్ వెర్షన్‌లో కూడా సందడి చేయనుంది.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,